



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 27, సెప్టెంబర్ 2025


# మొన్న సిఐ.. నేడు ఎస్సై





- మణుగూరు పోలీస్ రాణాపై ఏసీబీ దాడి
- రూ,40 వేలు లంచం డిమాండ్ చేసిన ఎస్సై రంజిత్
- ఆడియో..వీడియో ఆధారంగా కేసు నమోదు చేసిన ఏసీబీ
- భద్రాద్రి జిల్లాను లవణికిస్తున్న ఏసీబీ

**మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్‌న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏసీబీ అధికారులు హడలెత్తిస్తున్నారు.అన్ని శాఖల అధికారుల పనితీరుపై ఏసీబీ నిఘా పెట్టినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా మణుగూరు పోలీస్ స్టేషన్లో కొద్ది రోజుల క్రితం సిఐ సతీశ్ కుమార్.. అదేవిధంగా శుక్రవారం మణుగూరు ఎస్సైగా పని చేస్తున్న బత్తిని రంజిత్ ఏసీబీ ట్రాప్‌లో చిక్కుకున్నారు. అంతకుముందు భద్రాచలం సిఐ రమేష్‌ను కూడా ఏసీబీ ట్రాప్ చేసింది. ఖమ్మం ఏసీబీ ఇంచార్జ్ డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం

మిగతా 2 లో...

## వీర వనిత చాకలి ఐలమ్మ
# పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్-26:** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

2 లో..

## చాకలి ఐలమ్మ
# ఆశయ సాధనకు పాటుపడాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




2 లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)–భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమించారని చెప్పారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించి వారి ఆశయాలకు అనుగుణంగా అందరు సమిష్టిగా పని చేయాలన్నారు.

## 48 వ డివిజన్ లో ఘనంగా
# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

దుర్గామాత పల్లకి సేవ



2 లో..

# జల్ సంచయ్ జన్ భాగీదారీలో జిల్లా కు ప్రత్యేక గుర్తింపు

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..

# మొన్న సిఐ... నేడు ఎస్సై...






మణుగూరు ప్రాంతానికి చెందిన వ్యక్తుల నుండి ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు కార్లు లీజుకు తీసుకుని వారి కార్లను అద్దెకు తిప్పుతూ డబ్బులు ఇవ్వకుండా కార్లను అప్పగించకుండా తిరుగుతున్నారని తెలిపారు. మణుగూరు వ్యక్తులు వారిపై మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఎస్సై రంజిత్ ఛీటింగ్ కేసు నమోదు చేసి ఆ ఇద్దరు వ్యక్తులకు స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు రూ 40వేలు ఫోన్ ద్వారా డిమాండ్ చేయడం..ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని రెండు ఆడియోలతో పాటు మరో వీడియో కూడా ఉందని, ఆడియోలు, వీడియో పూర్తి ఆధారాలతో ఎస్సై పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దర్నీ డబ్బులు డిమాండ్ చేయడంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ రంగంలోకి దిగింది. ఈ నెల 19 వ తేదీనే ఏసీబి కి ఎస్సై రంజిత్ చిక్కాలని కానీ ఆ రోజు ముందస్తు సమాచారంతో కానీ, మరి ఏ ఇతర కారణాల వల్లనో తప్పించుకున్నారన్నారు.

**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపై ఏసీబీ నజర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపై ఏసీబీ ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాలో పని చేస్తున్న వివిధ శాఖల అధికారులు చరవాణి లలో కూడా మాట్లాడాలంటే బెంబేలెత్తిపోతున్నారు. శుక్రవారం మణుగూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పని చేస్తున్న రంజిత్ ఫోన్ ద్వారా ఓ ఛీటింగ్ కేసులో రూ 40 వేలు డిమాండ్ చేసి ఒప్పందం కుదుర్చుకున్న ఆడియో,వీడియో ఆధారంగానే ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు ఫోన్లో ఎవరితో మాట్లాడాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.

సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు, కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయకుమార్, కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 48 వ డివిజన్ లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రజలందరూ సుఖసంతోషాలతో సుబీక్షంగా ఉండాలని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర పాలక సంస్థ 48వ డివిజన్ వెంటేశ్వర నగర్ లో గత నాలుగు సంవత్సరాలుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు బతుకమ్మ సంబరాలు 48వ డివిజన్ ప్రాంత మహిళలు యువత 48వ డివిజన్ నందు తోట రామారావు కుటుంబం ప్రస్తుత 48వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, కుమారులు తోట రమేష్ కుమార్, లక్ష్మణ్ కుమార్ అల్లుడు కూతురు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి బతుకమ్మ ఉత్సవా సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దేవి



శరన్నవరాత్రి, సంబరాలు డివిజన్ పరిధిలోని యువత సాయ సహాకారలతో అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే దుర్గా మాత పల్లకి సేవ కోలాహలంగా ఆటపాటలతో మహిళలు కోలాట నృత్యాలతో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు, నిర్వహించి డివిజన్ ప్రాంత వీధుల్లో అమ్మవారి పల్లకి సేవ భారీ ఊరేగింపు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ సుభీక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని,దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేయి మంది మహిళలతో కుంకుమ పూజ, రోజు శనివారం చండీయాగం,ఆదివారం పదివేల మందికి మహాన్నదానం వంటి కార్యక్రమాలు జరుతాయని ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ శెట్టి మానస ధరణి, బింగి రవి, రవీందర్ గోపాల్, వీరభద్రం, చిట్యాల శివ,కాటం సంపత్, వీడాల సందీప్, మాధవరావు, యాదగిరి, మోటే నాగేశ్వరరావు, వీరా బాబు, వినయ్, ప్రవీణ్, కునుపూరి మహేష్, కునుపూరి మధు రాజేంద్రప్రసాద్, దొడ్డ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి

1940–44 మధ్య కాలంలో విస్నూర్‌లో దేశ్‌ముఖ్, రజాకార్ల ఆరాచకాలపై ఎదురు తిరిగి పోరాట యోధురాలు ఐలమ్మ అని, తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి మహిళల్లో స్ఫూర్తిని నింపిన వీర వనిత అని కొనియాడారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.ఈ కార్యాక్రమంలో పి.విజయలక్ష్మీ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా అధికారులు, బి.సి.సంఘ నాయకులు నేరెళ్ళ రమేష్, అజిత్ కుమార్, సర్వేశ్, కె. వసంత రావు, బి. శ్రీనివాస్, ఆర్. వెంకటయ్య, ఎం.బిక్షం, బి.జయమ్మ, కొదుమురి సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లబెల్లం, సారాయి పట్టివేత



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద 4.104 కేజీల నల్లబెల్లం,10లీటర్ల నాటు సారాయిను ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీంఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్.గణేష్ ,ఏఈఎస్ కె.తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ సిహెచ్.శ్రీ హరిరావు సిబ్బంది కలిసి అశ్వారావుపేటఆర్టీఏ చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో టాటా ఇంట్రా పికప్ వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ ఏపి 39 యూవై 8379 గల వాహనం అనుమానాస్పదంగా కనపడటంతో ఆపి తనిఖీ చేయగా అందులో 4104 కేజీ ల నల్లబెల్లం, 30 కేజీల పటిక, 10 లీటర్ల నాటు సారాయి లభ్యమైంనట్లుగా వెల్లడించారు. పట్టుబడినవారిని విచారించగా ఈ నల్లబెల్లం,తూర్పు గోదావరి కు చెందినకొడమంచిలి క్రాంతి,సవరపు రవి, పులిదిండి హరీశ్ (పరారీలో ఉన్నాడు)లు ఆంధ్రప్రదేశ్ లోని తణుకు నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు అశ్వారావుపేట మీదుగా తలిస్తున్నారని. వారి వద్ద నుండి 2 సెల్ ఫోన్ లు సీజ్ చేసి తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి నల్లబెల్లం, పటిక, నాటు సారాయి,సెల్ ఫోన్‌లు, ముద్దాయిలను అశ్వారావుపేట ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారని..ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్,వెంకట్, ఉపేందర్ లు పాల్గొన్నారనీ తెలియచేశారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీలో జిల్లా కు ప్రత్యేక గుర్తింపు

**–జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్‌న్యూస్)–దేశవ్యాప్తంగా వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవడం, జిల్లాకు ప్రత్యేక గుర్తింపు రావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న “జల్ సంచయ్ జన్ భాగీదారీ –1.0” కార్యక్రమం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందడం, రూ.25 లక్షల నగదు బహుమతి లభించడం గర్వించదగిన విషయం అని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 32000 నిర్మాణాలు చేపట్టి, 29103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.ఇంకుడు గుంతలు, నీటికుంటలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, ఊట చెరువులు వంటి వర్షపు నీటి సంరక్షణ పనులు కేవలం గ్రామీణ ప్రాంతాలనే కాకుండా పట్టణ ప్రాంతాలకు కూడా ఉపయుక్తం అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు, పంట నీటి కుంటలు వంటి కార్యక్రమాల్లో కూడా వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన ఫలితమే ఈ గుర్తింపు అని ఆయన వివరించారు.జిల్లా ప్రజల సహకారం, స్థానిక సంస్థల భాగస్వామ్యం, గ్రామీణ అభివృద్ధి సంస్థల కృషి వలన ఈ విజయాన్ని సాధించగలిగామని కలెక్టర్ అభినందించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల నిల్వ పెంపు, పంటల ఉత్పాదకతలో స్థిరత్వం సాధించడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు.భవిష్యత్తులో మరింత విస్తృతంగా వర్షపు నీటి సంరక్షణ పనులను కొనసాగించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి వనరుల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ సందర్భంగా తెలిపారు.

# భగవాన్ దాస్ కాలనీలో ముగ్గుల పోటీలు

-పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు..
-విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు...





**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ దేవి శరన్నవత్రుల సందర్భంగా భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఆర్ ఐ బుద్ధ నరసింహారావు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 11:30 నుండి ప్రారంభం అయిన ముగ్గుల పోటీలకు భద్రాచలంలో వివిధ ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతి బి రాజేశ్వరి, రెండవ బహుమతి బి వాణి, మూడో బహుమతి ప్రియ, నాలుగో బహుమతి వశం హరిప్రియ, ఐదవ బహుమతి హానిష గెలుపొందారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని , అమ్మ వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందించిన దాత సమ్మక్క సారక్క దేవుడమ్మ తూరుబాక కి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, సాయి కౌశిక్, గణేష్, వినీత్, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,కైక, కుమారి,అనిత, ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, మహేష్, సంతోష్, హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి సమస్య పరిష్కరించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



భద్రాచలం ఆర్‌సి, సూర్య( మేజర్ న్యూస్)–దుమ్ముగూడెం మండలం రామారావు పేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మాజీ సర్పంచ్ సోయం పార్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంకి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వల్ల పాడైన ప్రధాన రహదారి కి నిధులు కేటాయించాలని, ఈనెల 29న జరిగే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే మహా పాదయాత్రనకు పార్టీలకు అతీతంగా వందలాది మంది ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన రహదారి కి నిధులు కేటాయించే వరకు ఇసుక లారీలు తిరగకుండా ఆపాలని. ఇప్పటివరకు రోడ్డు ప్రమాదంలో అనేకమంది మరణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదు అన్నారు. ఇప్పటికే అనేకసార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు గుంతలు పడిన చోట నాట్లు వేసి నిరసన కార్యక్రమాలు తెలపడం జరిగింది అయినా ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోవట్లేదు అందుకనే ఈ మహా పాదయాత్రకు పూనుకోవడం జరిగిందని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొడాలి లోకేష్ బాబు, మండల కమిటీ సభ్యులు సోడే రాంబాబు, శాఖ కార్యదర్శులు వర్స చిన్నరావు,సోడి శ్రీనివాస్ రావు, వర్స వీరస్వామి, బొజ్జి, గోపాలరావు, సోడి వీరస్వామి, సీతారాములు, సర్వేశ్వరరావు, ధర్మరాజు, మంగమ్మ, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓసీలో ఐఎన్టీయూసీ పిట్ మీటింగ్





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** కోయగూడెం ఓపెన్ కాస్ట్ క్యాంప్ నందు కాంట్రాక్ట్ వర్క్ మెన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సుధాకర్ ఆధ్వర్యంలో పిట్ కార్యదర్శి సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం ఉదయం గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కాంట్రాక్ట్ కార్మికుల ఐఎన్టీయూసీ యూనియన్ జనరల్ సెక్రటరీలు ఆల్బర్ట్, గోచికొండ సత్యనారాయణ, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ 135సంవత్సరాలుగా నడుస్తున్నప్పటికీ ప్రైవేటీకరణ స్టార్ట్ అయినప్పుడు నుండి ఇప్పటివరకు ఎన్ని యూనియన్లు ఉన్న ఏగవర్నమెంట్ వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించలేదని తెలియజేశారు. ప్రస్తుత ప్రజాప్రభుత్వంలో కార్మికులకు మేలు చేకూర్చేలా సీఎం రేవంత్ అడుగులు వేస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ బోర్డుకమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరి వినతిమేరకు కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5500 లను బోనస్ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీదనీ తమ యూనియన్ ద్వారానే ఇది సాధ్యపడిందని వారు కార్మికులకు తెలియజేశారు. అలాగే సింగరేణివ్యాప్తంగా ఉన్న కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ ద్వారా మెడికల్ సౌకర్యాలను అందించడానికి సింగరేణి యాజమాన్యం వారితో తమ యూనియన్ వారు మాట్లాడారని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులు డ్యూటీలో ఉన్నప్పుడు లేకున్నా ఎలాంటి యాక్సిడెంట్ ద్వారా చనిపోయిన రూ 40లక్షలను అందించేటట్టు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. కార్మికుల జీతాల గురించి మినిమం వేజ్ బోర్డ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రయత్నాలు చేస్తున్నారని అలాగే రాబోయేరోజుల్లో కార్మికుల సమస్యల కోసం నిరంతరం ఐఎన్టియూసి యూనియన్ పనిచేస్తుందని సభాముఖంగా వారికి హామీ ఇవ్వడం జరిగింది. కార్మికులకు ఏసమస్య ఉన్న సుధాకర్ ద్వారా తెలియజేస్తే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా సమస్యలను పరిష్కారం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఐఎన్టీయూసీ తోనే కార్మిక సమస్యల పరిష్కారం సాధ్యమని కార్మికనేతలు పేర్కొన్నారు. అనంతరం సెంట్రల్ కమిటీసభ్యులు ఆధ్వర్యంలో 300 ప్రైవేట్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐఎన్టియుసిలో కార్మికులు పెద్దఎత్తున జాయిన్ అవడం జరిగింది. అలాగే ఈసందర్భాన్ని పురస్కరించుకుని కార్మికులందరికీ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి యూనియన్ కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాలవాటా ఇచ్చినందుకు కేక్ కట్ చేసి స్వీట్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు, అంబాల చంద్రమౌళి, తాటి శ్రీధర్, పొద్దెం సతీష్, అజీజ్ పాషా, మహ్మద్ జావేద్, గుగులోత్ శ్రీను, నంగన్న, కటారి బాబు, సతీష్, కాంట్రాక్టు కార్మికులు, ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# వక్రీకరణకు గురవుతున్న సాయుధ రైతాంగం పోరాటం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–వీర తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటాన్ని వక్రీకరిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు.చాకలి ఐలమ్మ 130 జయంతిని రజక సంఘం ఆధ్వర్యంలో సారపాక తాళ్ల గుమ్మూరు రైతు వేదిక హాల్లో చీమలపాటి కోటేశ్వరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ చిట్యాల ఐలమ్మ పోరాట పట్టం తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటం 1946 నుండి 1951 వరకుఐదు సంవత్సరాలు దొరలపై పోరాడిందన్నారు. ఐలమ్మ ఎర్రజెండా చేత పట్టుకొని కమ్యూనిస్టులు అండతో తన భూమిని రక్షించుకుందన్నారు. ఇనప నూరి రామచంద్రారెడ్డి ఐలమ్మ భూమిపై కన్నేసి కావాలని చూసాడని, భూమి పోరాటం లో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని, భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం నిరంతరం కమ్యూనిస్టుల అండతో పోరాడిన వీరనారి వని త ఐలమ్మ అని పేర్కొన్నారు. ఆమెకు అండగా నిలిచిన భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు సరోజం, ఎల్లారెడ్డి రవి, నారాయణ రెడ్డి ఆ రుట్ల రామచంద్రారెడ్డి అండతో ఐలమ్మ భూమి దక్కించుకుందని ఆయన అన్నారు.ఈ పోరా టంలో తన భర్త ఆమె పిల్లలు ప్రాణాలు అర్పించిన వదిలిపెట్టని వీర వనిత ఐలమ్మ అని అన్నారు. రజాకార్లు బ్రిటిష్ వాళ్లని కూడా తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్, దాసరి సాంబయ్య,మండల మాజీ అధ్యక్షులు వాసుదేవర పాల్గొన్నారు.

# కె.ఎల్.ఆర్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )–** కె.ఎల్.ఆర్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ విద్యాసంస్థల అధినేత కె.నాగమణి వివిధ కళాశాలల మహిళా అధ్యాపకులతో కలిసి అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అందరికి పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. అందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చిన్నారుల అమ్మవారి అవతారాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కె.నాగమణి , డైరెక్టర్ సిద్ధార్థ్ రెడ్డి, డైరెక్టర్ మురళీప్రసాద్, కె.ఎల్.ఆర్ డిగ్రీ కళాశాల ఎ.వో మాధవి,ఫార్మసీ కళాశాల అఖిల ,రజిని, వివిధ కె.ఎల్.ఆర్ కళాశాల మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధురాలు ధీరత్వానికి, తెలంగాణ నేలపోరాట పటిమకు ప్రతీక అయిన చాకలి(చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పట్టణంలోని జెకేకాలనీ వద్దగల భారత రాష్ట్రసమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ, మండల ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపార్టీ రేణుక, పార్టీ పట్టణ నాయకులు దుంపటి కృష్ణ, జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణలు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం తిరుగుబాటు చేసిన నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయం అని తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూపోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి అని నిజాం పరిపాలనలో విష్ణూర్ దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా ఆమెచేసిన తిరుగుబాటు తెలంగాణ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. భూస్వాములు తమ భూమిలోని పంటను స్వాధీనం చేసుకునే సమయంలో చాకలి చిట్యాల ఐలమ్మ తనపంటను కాపాడుకోవడం ద్వారా భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచిన ధీరత్వమైన చర్య అనేకమంది భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడడానికి స్ఫూర్తినిచ్చిందని చాకలి ఐలమ్మ ధైర్యం, సామాజిక ఆర్థిక పరిణామాల్లో స్త్రీశక్తికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. తెలంగాణ సమాజానికి ఆమెచేసిన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆనాటి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా ప్రకటించి ప్రతిఏటా ఘనంగా నిర్వహించడం అనేది గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీపట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, తెలంగాణ ఉద్యమ నాయకులు లకావత్ దేవిలాల్ నాయక్, 13వార్డు మాజీ కౌన్సిలర్ కడగంచి పద్మ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బరావత్ లాల్సింగ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, పట్టణ ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, ఇల్లందు మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కె గాజి, నాయకులు పాబోలు కిరణ్, బొడ్డుపల్లి సతీష్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాలహరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, నెమలి నిఖిల్, కొండ్రు రవికాంత్, వారరమేష్, పుందూరిలక్ష్మీనారాయణ, బజారు సత్యనారాయణ, బండ పోశం, గైనీ శ్రీహరి, సల్మా, రెహానా, శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెరగాలంటే తల్లిదండ్రుల సహకారం అవసరం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరగాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మునిగంటి కృష్ణయ్య అన్నారు. తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తుందని ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దీనికి గాను తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇంకా అనేక రకాలైన శిక్షణలను ఇవ్వడానికి సరైన వసతులను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి తమ కళాశాల అధ్యాపకుల సహకారంతో కృషి చేస్తున్నామని దీనికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట బస్టాండ్ తనిఖీ చేసిన డిపో మేనేజర్

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట బస్టాండ్ను సత్తుపల్లి డిపో మేనేజర్ తనిఖీ చేశారు. ఇటీవల నూతనంగా సత్తుపల్లి డిపో మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన ఊటుకూరి సునీత శుక్రవారం అశ్వారావుపేట బస్టాండ్ సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. బస్టాండ్ ప్రాంగణమంతా తిరిగారు. కార్గో ఏజెంట్ కు తగు సూచనలు చేశారు. ఆటోలు ఇన్గేట్ వద్ద బస్సులు లోపలికి రాకుండా అడ్డుగా ఉంచడం మంచిది కాదని ఆటో డ్రైవర్లను పిలిచి వారికి తగు సూచనలు అందించారు. స్టాల్స్ ఎదురుగా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని యజమానులకు సూచించారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉండాలని నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. డిపో మేనేజర్ వెంట అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ ఆర్.వి. రావు తదితరులు ఉన్నారు.



## పాయం జయ బాబుకు కరాటే బ్లాక్ బెల్ట్ 5వ డాన్ సర్టిఫికెట్

**–సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా అందజేత**



భద్రాచలం ఆర్సి, సూర్య( మేజర్ న్యూస్)– తెలంగాణ జనగామ జిల్లా పాలకుర్తి గ్రామంలో ఈ నెల 23, 24,25 తేదీల్లో గురు షోతోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియా కరాటే చైర్మన్ హస్సిన్, తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, అలాగే గ్రాండ్ మాస్టర్ పాయం సురేష్ పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు సుమన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు బెల్లట్లను ప్రదానం చేస్తూ, కరాటే క్రీడ యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యం పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన పాయం జయ బాబు కు బ్లాక్ బెల్ట్ 5వ డాన్ సర్టిఫికేట్ను హీరో సుమన్ స్వయంగా అందజేయడం విశేషంగా నిలిచింది. కరాటే ద్వారా సమాజంలో ఆరోగ్యం, ఆత్మరక్షణ ప్రాధాన్యం విస్తృతంగా చాటేలా ఈ శిబిరం నిర్వహించడం పట్ల పాల్గొన్నవారు సంతోషం వ్యక్తం చేశారు.

## డాన్స్ మాస్టర్ డోల్ రాము సతీమణి అలివేలు మృతి

**–సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ డాన్స్ మాస్టర్ ఉలవలపూడి జానకి రామ్(డోల్ రాము)సతీమణి ఉలవలపూడి అలివేలు అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పాలకోయతండా లోని ఆమె స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. భర్త రాము తో పాటు ముగ్గురు కుమారులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్,ఎస్కె బాషా,కళాకారుడు షేక్ ఖాసిం, బందేల శ్రీను,కొమ్మవరపు ఆదాం, పాలకోయ తండా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "గుండపునేని" ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**–టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



లక్ష్మిదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– నలుగురికి సేవ చేస్తూనే ఆటో మొబైల్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. శుక్రవారం లక్ష్మిదేవిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగా సీతారాములు మాట్లాడుతు సేవా కార్యక్రమాల ద్వారా జిల్లా వాసులకు సుపరిచితుడైన గుండపునేని సతీష్ నలుగురి ఉపయోగ పడే విధంగా కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పెట్టి పేద విద్యార్థులకు అండగా నిలబడ్డ విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల కార్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆటోమొబైల్ రంగ వ్యాపారంలో అడుగుపెట్టి నేడు అందరికి అందుబాటులో ధరల్లో వాహన స్పెర్ పార్ట్స్ అందించాలనే సుప్రీమ్ ఆటో మొబైల్ షోరూమ్ నెలకొల్పడం అభినందనీయమని, యువత సతీష్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## అమ్మ దయతో అంతా బాగుండాలి

**–పల్లకి సేవలో పాల్గొన్న నాగా సీతారాములు**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని జగన్నాథపురం పెద్దమ్మతల్లి గుడిలో దుర్గాదేవి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి మహాలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చారు. కుంకుమ పూజకు హాజరైన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావుతో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెద్దమ్మ తల్లి దయతో అంత బాగుండాలని అందరిపై ఆమె ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ కమిటీ సభ్యులు బాదర్ల జోషి, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్, జిల్లా సెక్రటరీ వెంకట్ యాదవ్,అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 27 సెప్టెంబర్ 2025

# ఖమ్మం కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆరో రోజు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో మార్కెటింగ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అలిగిన బతుకమ్మ వేడుకలలో మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు కుంకమలతో పూజలు చేశారు. బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో ఎమ్మెల్యే సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు, వైరా మార్కెట్ కార్యదర్శి మొహసీన్ సుల్తానా, మార్కెటింగ్ శాఖ సిబ్బంది రామకృష్ణ, సాదిక్, యశోద, పద్మ, శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం తెలంగాణ భవన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ఖమ్మం సూర్య బ్యూరో**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో అక్షరాలా చిరస్మరణీయంగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతిని ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించినారు. అనంతరం ఆమె జీవిత విశేషాలను వివరిస్తూ, సామాజిక న్యాయ సాధనలో ఆమె పాత్రను గుర్తు చేస్తూ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు, ఐలమ్మ గారి సేవలను స్మరించుకుంటు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, “చాకలి ఐలమ్మ గారు వెట్టి చాకిరి వ్యతిరేకంగా, భూమి హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా యోధురాలు. ఆమె ధైర్యం, త్యాగం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆమె నిబద్ధత ఈ తరం నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆమెను స్మరించుకోవడం అంటే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గౌరవించడం.” అని అన్నారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణారావు, వుబ్బలపల్లి నిరోషా, ఉద్యమకారులు పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, ఆసిఫ్ అహ్మద్, నాగుల్ మీరా, నాయకులు వెంకట్, ఉస్మాన్, యలమద్ది రవి, షేక్ షకీన, ఇంటి మాధవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక వైభవానికి వేదికగా పూజ హాస్పిటల్


**ఖమ్మం, సూర్య వైద్య విభాగం :**



దసరా ఉత్సవాల భాగంగా బతుకమ్మ వేడుకలను శుక్రవారం స్థానిక పూజ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు.డాక్టర్ సిహెచ్. బాబురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆసుపత్రి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... మళ్లీ ఎప్పుడు వస్తావు ఉయ్యాలో ” అంటూ పాటలు పాడుతూ, ఆటలతో ఆనందంగా వేడుకలను జరుపుకు న్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ “తెలంగాణ ప్రత్యేక పండుగ బతుకమ్మను రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటున్న తరుణంలో, మన ఆసుపత్రిలో కూడా నిర్వహించడం ఆనందంగా ఉంది. మా మహిళా ఉద్యోగులు సుందరమైన పూలతో బతుకమ్మను పేర్చి పాటలతో సాగనంపడం అభినందనీయం” అని అన్నారు.

# బి.సి. రిజర్వేషన్ కోసం దద్దరిల్లిన ధర్నా చౌక్

**-బి.సి.లకు రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం ఆగదు**
**-నారాయణ వరపు శ్రీనివాస్ ఆమరణ దీక్షకు పలువురు సంఘీభావం**





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్షకు జిల్లా నలుమూలల నుంచి వందలాదిగా తరలి వచ్చినటువంటి బీసీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలతో బీసీ నినాదాలతో దీక్ష స్థలమంతా దద్దరిల్లిపోయింది. ఈ దీక్షకు సంఘీభావంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి రాష్ట్ర పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి సత్తుపల్లి ఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలాదేవి అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, టిఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ సీనియర్ బీసీ నాయకులు బొమ్మ రాజేశ్వరరావు , ఉద్యమకారుల పురం చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు సీనియర్ గౌడ సంఘం నాయకులు బహుజన నాయకులు కత్తి నెహ్రూ గౌడ్ మహాత్మ పూలే సంఘం కన్వీనర్ పెళ్లూరి విజయ్ కుమార్ సిపిఐ పార్టీ నుంచి తాటి వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ చిట్టోజు రమేష్ వేదస అధ్యక్షుడు పుల్లయ్య అంబేద్కర్ సంఘ అధ్యక్షులు వరలక్ష్మి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమేనని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి కూడా ద్వంద్వవైఖరి అవలంబించి బీసీల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అలా చేస్తే బీసీ సమాజం ముందు ద్రోహులు నిలబడతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల పండుగ పట్ల చిత్తశుద్ధి ఉందని అన్నారు జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి చివరకు చివరి వరకు కట్టుబడి ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ, శ్రీనివాస్ చేస్తున్న దీక్ష బీసీల బిడ్డల భవిష్యత్తు కోసం అని చెప్పేసి అన్నారు జిల్లా అధ్యక్షులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు.



కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడేపల్లి కృష్ణమాచారి , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు మల్లెలు శ్రీనివాసు నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య యువజన భాగ్య అధ్యక్షులు కూరపాటి సతీష్ మహిళా విభాగం టౌన్ అధ్యక్షులు గాజులు శ్రీదేవి అమృతం మల్లికార్జున్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మరియు ప్రసాద్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు రామకృష్ణ రేపాకుల రామకృష్ణ ఆలకుంట నరసరావు రామనాథం శ్రీరామ్ యాదవ్ బొడ్డు కృష్ణ వెంకటాచారి, బాలకృష్ణ సంపసాల వెంకటకృష్ణ వైరా నియోజ కవర్గ అధ్యక్షుడు బొడ్డు కృష్ణ ప్రధాన కార్యదర్శి యుగంధర్ పాలేరు నియోజవర్గ అధ్యక్షుడు శీలం రామకృష్ణ పెనుబల్లి మండల అధ్యక్షుడు ఈ కరి కమలాకర్, కోట సత్యనారాయణ మల్లెల నరసింహారావు పెద్ద ఎత్తున యువత కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## దుర్గమ్మ వారి ఉత్సవ కమిటీలకు వీరాళాలు అందించిన భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 29, 30, 31 డివిజన్ల లోని దూర్గా మాతా కమిటీల వారికీ ప్రతి విగ్రహానికి 10,000/- రూపాయల చొప్పున 40,000/- రూపాయలు విరాళాలు గా అందించి దుర్గమ్మ తల్లి ఆశిషులు ప్రతి వ ఒక్కరి పై ఉండాలని దుర్గ మాత ను పూజించించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, ఈ సందర్బంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి.చారి, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్, ఎర్రా శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, విజయలక్ష్మి,%రా%. రాము, సురేష్ రెడ్డి, గంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబోయిన. గాంధీ కుటుంబానికి అండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: శుక్రవారం కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చంద్రబోయిన. గాంధీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ తెలువగా వారి స్వగృహం పాలేరు నందు వెళ్లి అర క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు యడవెల్లి. రామి రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ. కిరణ్,కూసుమంచి మండల నాయకులు దోమల వెంకన్న, తైదాల. వీరాస్వామి, పులగరి. వీరబాబు, ఉపేందర్ రెడ్డి,షేక్. మీరా, బాలాజీ నాయక్,లచ్చయ్య,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ జయంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: శుక్రవారం నాడు మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , స్టాఫ్, పేరెంట్స్ విద్యార్థినిలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి మాజీ ప్రధాన మంత్రి, మాజీ ఆర్థిక మంత్రి కీ " శే " లు మన్మోహన్ సింగ్ పూలమాల వేసి ఘన నివాళు లు అనిపించినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ ఛైర్మన్ దోమ ఆనంద్, పింగాళి శామ్యూల్,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ,స్టాఫ్, కళాశాల డెవలప్మెంట్ ఛైర్మన్ మొగిలి జానకి,విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు మరియు సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులలో ప్రయాణించండి-బహుమతులు పొందండి

### - సత్తుపల్లి డిపో మేనేజర్. ఊటుకూరి. సునీత .



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
దసరా పర్వదినం సందర్భంగా డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఎసి ,మరియు అన్ని రకాల ఏసి బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు లక్కీ డిప్ ద్వారా ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 27 వ తారీఖు నుండి అక్టోబర్ 6 వ తేదీ వరకు ఏ రోజైనా ప్రయాణం చేసి టికెట్ వెనకాల మీ పేరు, ఫోన్ నెంబర్లు రాసి బస్ స్టేషన్లలో ఏర్పాటుచేసిన లక్కీ డిప్ బాక్స్ లలో వేయాలని ఆమె కోరారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం, ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ సూచనలతో సత్తుపల్లి, వి.ఎం.బంజర, కల్లూరు, అశ్వరావుపేట బస్టాండ్లలో ప్రత్యేకంగా లక్కీ డిప్ బాక్సులను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. రీజియన్ పరిధిలో లక్కీ డిప్ ద్వారా మూడు బహుమతులు అందించనున్నట్లు ఆమె వివరించారు .మొదటి బహుమతి 25వేల రూపాయలు, రెండవ బహుమతి 15వేల రూపాయలు, మూడవ బహుమతి 10 వేల రూపాయలు గా ఉన్నతాధికారులు నిర్వహించడం జరిగిందని, దసరా పండుగ వేళ ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో(డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఎసి, అన్ని రకాల ఏ.సి బస్సులలో) ప్రయాణించి ప్రత్యేక బహుమతులు పొందవచ్చునని ఆమె తెలిపారు.

# లాభాల వాటా ప్రకటించడం పట్ల హర్షం

### - ఐ ఎన్ టి యు సి.
### - సీఎం , రాష్ట్రమంత్రులు చిత్రపటాలకు పాలాభిషేకం.





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు , ఉద్యోగులకు , కాంట్రాక్ట్ కార్మికులకు సంస్థకు ఈ ఆర్థిక సంవత్సరం వచ్చిన ప్రాఫిట్ నుండి మెరుగైన లాభాల వాటాను రాష్ట్ర ప్రభుత్వం , యాజమాన్యం ప్రకటించటం పట్ల శుక్రవారం ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో జే.వి.ఆర్ ఓసి లో కృతజ్ఞతసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ పాల్గొని జే.వి.ఆర్ ఓసి లో సంబురాలు నిర్వహించారు.తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ కార్మికుల పక్షపాతి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క , రాష్ట్ర మంత్రులు , ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ చిత్రపటాలకు ఐఎన్టీయూసీ కార్యకర్తలు , ఉద్యోగులు పాలాభిషేకాలు నిర్వహించారు.సింగరేణి సంస్థ లాభాల్లో ఉంచుటకు కృషిచేసిన కార్మికుల కుటుంబాల్లో ఆనందం నింపీ లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , దుద్దిల్ల శ్రీధర్ బాబు , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ లకు కార్మికుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్మిక వర్గం శాశ్వతంగా గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు , అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీలు కోటి , ఐ.వి.రెడ్డి , నాయకులు రషీద్ , దావూద్ , మురళి , గౌస్ , రాజు , శ్రీనివాసరావు , ఏవి రావు , కిషన్ రావు , రామచందర్ , నరేందర్ , పొట్టి కిరణ్ , బిచ్చు , వంశి రెడ్డి ఇతరనాయకులు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ, మల్లు స్వరాజ్యం ల స్ఫూర్తితో మహిళలు పోరాటం లోకి రావాలి

### - ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు చిట్యాల ఐలమ్మ, మల్లు స్వరాజ్యం ల స్ఫూర్తితో మహిళలు పోరాటంలోకి రావాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో ఐదవ మధిర డివిజన్ మహాసభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మహాసభను ఉద్దేశించి మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళలు శాస్త్ర సాంకేతిక రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ఐద్వా పోరాటాల ఫలితంగానే అనేక సాధించబడ్డాయన్నారు. మహిళలు లేనిదే వ్యవస్థ లేదన్నారు మహిళలపై బిజెపి పాలిత రాష్ట్రాలలో దాడులు, వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పురుషులతో సమానంగా మహిళలకు వేతనాలు ఇవ్వాలన్నారు. మహిళలపై అనేక రూపాల్లో హింస పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నేటికీ దేశంలో మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. మహిళలు పాల్గొన్న ప్రతి ఉద్యమం విజయవంతం అవుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, మహిళలకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదన్నారు. ప్రభుత్వ పాఠ్యాంశాలలో మహిళల ప్రాధాన్యతను వివరించాలన్నారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంను దింపితేనే మనుధర్మం ఆగిపోతుందని మహిళలకు బిజెపి ప్రభుత్వం కాల రాస్తుందన్నారు. మధిర గడ్డ పోరాటాల పురిటి గడ్డ అన్నారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు హక్కుల సాధనకు ముందుకు రావాలన్నారు. నాయకులను అందించే చరిత్ర బోనకల్ మండలానికి ఉందన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉత్సాహపూర్తిగా మహిళలు బతుకమ్మలను ఆడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ నాయకులు, సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, మాజీ సర్పంచ్ కొంగర వెంకటనారాయణ, ఐద్వా నాయకురాలు పయ్యావుల ప్రభావతి, బంధం వెంకటరాజ్యం, రజిత, అనిత, ధనలక్ష్మి

**ఐద్వా మధిర డివిజన్ నూతన కమిటీ ఎన్నిక**

ఐదో మధిర డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షురాలుగా గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సునీత, ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రభావతిని ఎన్నికయ్యారు, మరో పదహారు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

**- ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



భూమి కోసం భుక్తి కోసం, అణిచివేతకు గుర్రై అణగారిన ప్రజల కోసం నిజాం ను ఎదిరించి పోరాడిన తెలంగాణ వీర నారీ చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల రజక సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో విఎం బంజర్ గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి బిసి, రజక, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, వామ పక్ష నాయకులు, ఏసీ, ఎస్టీ, మైనారటీ నేతలు పాల్గొని ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు పంతంగి వెంకటేశ్వర రావు, సీపీయం నాయకులు విఠల్, గౌడ సంఘం నాయకులు, మల్లెల శ్రీను, బజ్జూరి నాగేశ్వరావు, ప్రజా సంఘాం నాయకులు కాటినేని శ్రీను, మాట్లాడుతూ.. ఐలమ్మ ఆశయాల సాధనకు పోరాటాలు కొనసాగించాలని అన్నారు. నిజాం ధురహంకారలను ఎదిరించి బడుగు బలహీన వర్గాల కోసం భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం చేసిన తెలంగాణ వీర నారీ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కావిటి సత్యనారాయణ, కొప్పుల గోవిందరావు, గాయం తిరుపతి రావు, మేకతోట్టి కాంతయ్య, గాయం తిరుపతి రావు, బొర్రా వెంకటేశ్వరావు, వేముల రవి కుమార్, సూరిటి కృష్ణ, తాతరావు, బోగి నరసింహ, ఏడవల్లి సుబ్బారావు, నారాయణ, దేవరకొండ వెంకటరావు, నంద్యాల సావిత్రి, బుస్కా నరసింహారావు, కొండపర్తి సత్యం, రేగళ్ల వెంకటేశ్వరావు, కందుకూరి సత్యం, షేక్ అబ్దుల్, బోగి మోహనరావు, భూక్యా ప్రసాద్, తడికమల్ల చిరంజీవి.

# సాయి ఎమందిరం రామాలయంలో ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

**- సాంప్రదాయ బద్ధంగా మహిళ భక్తులచే పూజలు**

**- శీఘ్రమేవ మనోవాంఛాఫల సిద్ధిరస్తు దీవించిన అర్చకులు**

**వైరా సూర్య ఆర్సి. ః**



వైరాలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వీయుజ శుద్ధ చవితి శుక్రవారం నాడు మహిళలకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. షిరిడి సాయి మందిర కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ ఏర్పాట్లను ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత రాయల అన్నపూర్ణ రంగా వాసవి రాయపూడి రజిని రామాలయంలో నూకల అన్నపూర్ణ గజ్జల మాణిక్యమ్మ మిట్టపల్లి మంజుల అనుమోలు రజిత నిర్వహించారు. పట్టణంలోని మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు. అమ్మవారి పసుపు కుంకుమలతో భక్తిశ్రద్ధలతో శ్రీ మహాలక్ష్మి దేవి కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు శ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ ఇంగువ రాజశేఖర్ శర్మ పేరాల శివ కృష్ణ చరణ్ శీఘ్రమేవ మనోవాంఛపల సిద్ధిరస్తు దీవిస్తూ సాంప్రదాయ బద్ధంగా మహిళా భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించారు. 400 మంది మహిళా భక్తులు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు కుంకుమ పూజ సామాగ్రిని మధురాంతకం వెంకటేశ్వరరావు కళ్యాణి కరుణ దంపతులు అందించారు నవరాత్రి 5 రోజు పురస్కరించుకొని అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలను మధురాంతకం వెంకటేశ్వరరావు కళ్యాణి కరుణ దంపతులు మిట్టపల్లి నాగేశ్వరావు అనురాధ మిట్టపల్లి వెంకటరమణ మధులత దంపతులు నిర్వహించారు. అనంతర మందిరంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళ భక్తులకు డ్రా ద్వారా గెలుపొందిన మహిళలకు ఐదు చీరలను ప్రైజులుగా సుగ్గల మాధవి అందించారు. మందిర కమిటీ సభ్యులు లగడపాటి బోస్ తల్లప రెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు వెంకటేశ్వరరావు రంగా సత్యనారాయణ మిట్టపల్లి నరసింహారావు ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత రాయల్ అన్నపూర్ణ రంగా వాసవి లగడపాటి లక్ష్మి మిట్టపల్లి సుధ తదితరులు గెలుపొందిన వారికి బహుమతులు అందించారు



# నకిలీ బంగారం మోసగాళ్లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఈ ఫోటోలో కనిపిస్తున్న నిందుతులు నగరంలో తిరుగుతూ.. దొరికిన బంగారు బిస్కెట్ తక్కువ ధరకే ఇస్తామంటూ నమ్మబలికి నకిలీ బంగారంతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మెహన్ బాబు తెలిపారు. పథకం ప్రకారం ఓ అపరిచిత మహిళ ముందు వెళ్తూ ఆమె చేతిలోని ప్యాకెట్ జారవిడిచి ఆపై ఆమే ప్యాకెట్ తెరిచి బంగారు బిస్కెట్ దొరికిందని చెబుతుండగా మరో వ్యక్తి వచ్చి బంగారు బిస్కెట్ విలువ లక్షల్లో ఉంటుందని నమ్మిస్తారని, ఇదంతా నిజమేనని నమ్మిన ఓ మహిళ తన వద్ద ఉన్న రెండు తులాల బంగారు గొలుసు, రూ.10వేల నగదును అపరిచిత మహిళకు ఇవ్వడమే కాక మిగతా నగదు తెచ్చి ఇస్తానని చెప్పి మోస పోయిందని, ఇందుకు సంబంధించి బాధితురాలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫోటోలోని నిందుతులు ఎక్కడైన కనిపిస్తే ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 8712659115, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# అక్టోబర్ 18 లోపు మద్యం షాపుల వేలంలో పాల్గొనుటకు దరఖాస్తులు సమర్పించాలి...

**-ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి**

**-ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం,-ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ ఫీజు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-27 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి / చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు. దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు అక్టోబర్ 23న ఉదయం 11.00 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహాలక్ష్మి దేవి (ధనలక్ష్మి దేవి) అలంకారంలో శ్రీ శ్రీ మారెమ్మవారు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**



**సెప్టెంబర్ 26 :**
మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు ఐదవ రోజు మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు వేద మంత్రాలు నడుమ అర్చకులు ఈరోజుకు ఐదో రోజుగా అమ్మవారికి పూజలు నిర్వహి స్తున్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొంటున్నారు

# 28 న టి.ఎన్ జీ.ఓ భవన్ లో జరిగే బతుకమ్మ పండుగ వేడుకలకు జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం

**-అందించిన టి. ఎన్. జి. ఓ కార్య వర్గం**



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

ఈ నెల 28 టిఎన్జీఓ ఖమ్మం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో వీడీఓఎస్ కాలనీ టిఎన్జి.ఓ భవన్ లో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలనీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని టిఎన్జీఓ కార్యవర్గం, ఖమ్మం జిల్లా టీఎన్జీఓ మహిళా విభాగం వారు ఆహ్వానించారు. యూనియన్ ఖమ్మం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో వీడీఓఎస్ కాలనీ టి. ఎన్ .జీ. ఓ భవన్ లో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు రావలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి కళావతి భాయి నీ కూడా ఆహ్వానించారు. .



# కాంగ్రెస్ ప్రభుత్వంలో దసరా సంబరాలు కళాతప్పాయ్

## -బతుకమ్మ ఉత్సవాలకు నిధులు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం

## -బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**




తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు, ఆడపడుచులకు ఆత్మ గౌరవ ప్రతీకగా నిలిచిన దసరా బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం శోచనీయమని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన బతుకమ్మ పండగ నేడు కాంగ్రెస్ పాలన సాక్షిగా గ్రామాల్లో కళ తప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు చందాల ద్వారా గ్రామస్తుల నుంచి నిధులు సేకరించి బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఇప్పటికే గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పరిశుధ్య పనులు చేస్తున్నారని,ప్రభుత్వం వారిని బతుకమ్మ సంబరాలు నిర్వహించమనడంతో మోయలేని భారంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ దశదిశల ఖ్యాతిగాంచిన బతుకమ్మ పండుగను విస్మరించారని ఆరోపించారు.

నాటి బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రపంచ దేశాలు బతుకమ్మ ప్రాముఖ్యతను చాటేలా గొప్పగా జరిపారని గుర్తు చేసారు. నేడు రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలు జరపడంలొ జాప్యం చేస్తుందన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో మండలాల్లోని బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, అభిమానులు తమ స్తొమతను బట్టి గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాలను జరిపించాలని అయన పిలుపునిచ్చారు.

# రాజ్యతండ ఆలయ సేవలో వేంపటి కుటుంబం..

### -అన్నదాన సత్రానికి 2.40లక్షల విరాళం..

### -ఘనంగా సన్మానించి శ్రీదర్మ శాస్త్ర ట్రస్ట్ సభ్యులు





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మనకు ఎన్ని ఉన్న కాని ఏదో ఒక రూపంలో ఉన్నదానిలోఎంతో కొంత దానధర్మాలు చేయకపోతే మనస్సుకు దేవుని సేవనే మదిలో గుర్తుకు వస్తా ఉంటది.అలాంటి కుటుంభం దేవుని సేవ కోసం త్యాగమూర్తుల కుటుంభం ఒకటి మండలంలోని అమ్మాపాలెం గ్రామ వాసులు గా పేరొందిన వేంపటి.జయమ్మ, వెంకటేశ్వరరావు దంపతులు ఒకరు.మానవుని సేవతో పాటు మాధవ సేవలో తరించిన ఈ గొప్ప మాతృమూర్తిలు ఇదే ప్రాంతానికి చెందిన రాజ్యతండ గ్రామంలో నిర్వహించే ఎటువంటి దైవ కార్యక్రమాలైన వారి వంతు కృషి విరాళాలు అందించే వారు.ఈ నేపథ్యంలోనే గ్రామంలో ఏర్పాటైన శ్రీధర్మా శాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించే అన్నదాన సత్రానికి మార్బుల్స్ ఏర్పాటు చేసేందుకు వారి వంతుగా శుక్రవారం 2లక్షల 40వేల రూపాయలను విరాళంగా ట్రస్ట్ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో పైన తెలిపిన విరాళ మొత్తాన్ని అందించారు.

గతంలో కూడా రామాలయ నిర్మాణం సమయంలో 50వేల రూపాయలను, మార్బుల్ రాళ్లు,రేకుల ఏర్పాటుకు విరాళంగా అందించిన విషయం విధాతమే.అంతేకాకుండా ఒక కేజీ వెండి కిరీటాన్ని ఆ దేవునికి సమర్పించారు.గత పదేళ్లుగా దేవుని సేవలో తరిస్తూ వారు వంతుగా అభివృద్ధి కార్యక్రమంలో సహకారాలు అందిస్తూనే ఉన్నారు. నాటినుండి నేటి వరకు ధన రూపంలో గానీ వస్తు రూపంలో కానీ సుమారుగా7 లక్షల వరకు ఆలయాల అభివృద్ధి కొరకు విరాళముగా సహాయ అందించి రాజ్యతండా గ్రామ ఆడపడుచుగా, ఓ తల్లిగా పిలవబడుతున్నారు. గ్రామానికి ఇంత అనుబంధం ఉన్న ఈ వెంపటి జయమ్మ వెంకటేశ్వర్లు దంపతులకు శ్రీధర్మా శాస్త్ర చారిటబుల్ ట్రస్టు మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, భవాని మాలా ధారణ పొందిన మాతల సమక్షంలో వెంపటి కుటుంబ దంపతులకు శాలువుల కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మూడ్ సిద్ధార్థ (సిద్దు) నాయక్, మాజీ సర్పంచ్ మూడ్ సురేష్, వినోద్, మాజీ ఉపసర్పంచ్ భానోత్ నాగేశ్వరరావు, గుగులోతు బాలు,భుక్య తులస్య, మూడ్ హేమ్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సమిష్టితో విజయాలు సాధించాలి

### -రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి

**పాలేరు ఆర్సీ సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ ఒక్కరూ సమిష్టిగా పని చేసి విజయం సాధించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి సూచించారు.మండలం లోని నేలకొండపల్లి, అమ్మగూడెం గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణాలకు శుక్రవారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాలేరు మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం కావాలని అన్నారు. అందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని - సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,నాయకులు శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు ,బచ్చలకూరి నాగరాజు,చెర్రీపోతుల సత్యనారాయణ,నంబూరి రామారావు,కడియాల నరేష్,కొమ్మినేని విజయబాబు పాల్గొన్నారు.

# తాటిపూడి గ్రామాభివృద్ధికి యువ నాయకుడు జవ్వాజి నాగరాజు ముందడుగు..

**వైరా రూరల్(సూర్య న్యూస్):-**



మండలంలోని తాటిపూడి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామానికి చెందిన జవ్వాజి నాగరాజు తన సొంత ఖర్చులతో పంచాయతీ పారిశుద్ధ ట్రాక్టర్ లో డిజిల్ పోయించి వారానికి రెండు రోజులకోసారి గ్రామంలోని ప్రతి వార్డుల్లో పంచాయతీ ట్రాక్టర్ ను పంపించి చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. గ్రామంలో ఇటీవల కాలంలో దోమలు స్వైర విహారం చేస్తుండగా పంచాయతీ సిబ్బందిని అలర్ట్ చేసి ఫాగింగ్ వంటి యంత్రాలు కూడా తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించి ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమానికి జవ్వాజి నాగరాజు, తాత నిర్మల, దుగ్గిరాల శీను, జవ్వాజి వెంకటేశ్వరరావు, పిడియాల వినోద్, జవ్వాజి ఆంజనేయరావు, పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధారా వారి కాంప్లెక్స్‌లో సామూహిక కుంకుమ అర్చనలు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**





మండల కేంద్రంలోని మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్ వద్ద దసరా ఉత్సవాలలో భాగంగా గత నాలుగు రోజులుగా భక్తుల పూజలు అందుకుంటున్న అమ్మవారి మండపం వద్ద శుక్రవారం దార నరసింహారావు, రాణి దంపతులు సామూహిక కుంకు మార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్ర మాలను నిర్వహించిన అనంతరం కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని భక్తులు సందడి చేశారు.

# ఘనంగా సామూహిక కుంకుమ పూజలు....

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో దసరా పండగను పురస్కరించుకొని నిర్వాహకులు ఏర్పాటు చేసిన దేవి నవరాత్రులలో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలతో సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు సాయి శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా గణపతి పూజ, కలిశా పూజ, నిర్వహించి కుంకుమ పూజ జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.

# నూతన మద్యం షాపులకు టెండర్లు ఆహ్వానం..

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**



జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం షాపులకు టెండర్లను ఆహ్వానిసున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్ జానయ్య తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం లో గల జిల్లా ఎక్సైజ్ శాఖ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం షాపులకు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 తేదీ సాయంత్రం 5 గంటల వరకు టెండర్ అప్లికేషన్లు స్వీకరించినట్లుగా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం దుకాణాలలో ఎస్టీ కులాలకు, 44 ఎస్సీ కులాలకు7, గౌడ కులస్తులకు 6, ఓపెన్ క్యాటగిరిలో 31 షాపులను నిర్ణయించినట్లుగా తెలిపారు. టెండర్ ఫీజు రూ 3 లక్షలు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పేరు మీద గాని తెలంగాణ ఎక్సైజ్ శాఖ కమిషనర్ పేరు మీద గాని డిడి రూపంలో సమర్పించాలని తెలిపారు . అక్టోబర్ 23 ఉదయం 11 గంటలకు కొత్తగూడెంలో గల కొత్తగూడెం క్లబ్ లో వచ్చిన అప్లికేషన్ల నుండి డ్రా పద్ధతిలో యజమానులను ఎంపిక చేయనున్నట్లుగా తెలిపారు. గత సంవత్సరం పాల్వంచ పెద్దమ్మ గుడి వైన్ షాప్ కు అత్యధికంగా 124 అప్లికేషన్లు రాగా ఎల్లందు పట్టణంలో అత్యల్పంగా 28 అప్లికేషన్ వచ్చాయని తెలిపారు. మొత్తం మీద గత సంవత్సరం 5000 పైచీలకు అప్లికేషన్లు వచ్చాయని ఈ సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయండి

ఖమ్మం,టౌన్ సూర్య న్యూస్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల సన్నాహక సమావేశం పాపటపల్లి ఎంపీటీసీ పరిధిలోగల విఆర్ బంజార్ గ్రామంలో ముఖ్య నాయకులు బూతు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎంతో అభివృద్ధి సాధించిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వి ఆర్ బంజార్ ఇంచార్జి పాకలపాటి శేషగిరి, పాపటపల్లి ఎంపీటీసీ ఇంచార్జ్ ఎండి ఖాదర్ బాబా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కలిసి కట్టుగా పని చేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధిలో భాగంగా తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం లో ఉన్న ఏకైక మండలం రఘునాథపాలెం మండలం ఈ మండలం అభివృద్ధికి ఎన్నడు లేని విధంగా ఈ 22 నెలల పాలనలో ఎవరు ఊహించని విధంగా నిధులు సమకూర్చి అభివృధి చేశారు. ఈ సంక్షేమం అభివృద్ధి నీ గ్రామం లోని ప్రతి ఇంటికి తీసుకెళ్లి వారికి వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్క కొండలరావు,గుగులోత్ రాములు, పి. మహేష్, జోల నరేంద్రబాబు, భూక్యా రాములు, ఎండి సైదులు,కోడి చంద్రయ్య,జూకంటి నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి రంగారావు నియామకం





ఖమ్మం సూర్య టౌన్:

శుక్రవారం ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫండ్స్ నిధులు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మన జనాభా లెక్కల కోసం ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల సభ్యత్వం నమోదు చేయాలి కాబట్టి రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొంత మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగిందనీ తెలిపారు. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి రంగారావు పటేల్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్ పటేల్, స్టేట్ సెక్రటరీ గోవిందు శ్రీనువాసు రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి సూరంశెట్టి కిషోర్ పటేల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల కృష్ణ ప్రసాద్ పటేల్ కు నియామక పత్రాలు కొండ దేవయ్య పటేల్ అందజేశారు వారు మాట్లాడూతు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనాభా లెక్కల సేకరణ కోసం పది వేల మందికి సభ్యత్వం కోసం బుక్స్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమం కొత్త సీత రాములు గారి సభ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు పటేల్స్ నాయకులు పోదిల రవికుమార్ పటేల్ ,కనకం జనార్దన్ పటేల్, సూరంశెట్టి నాగ భూషణం జీ శ్రీదేవి కార్పరేటర్స్ రాపర్తి శరత్ పటేల్ చామకూరి వెంకట నారాయణ మాదురీ పూర్ణ పటేల్ ,మదూరి సైదారావు ,జే వి ఎల్ నరసింహరావు, నారాల నరేష్ చెరుకూరిపూర్ణ ,మాదంశెట్టి హనుమంత రావు విప్లవ కుమార్ పటేల్ సొదం నరసింహ రావు దేవిశెట్టి వెంకటేశ్వర్లు తాళ్లూరి సోమయ్య సూరయ్య ఆర్ కె నాయుడు జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జీజేసీ కారేపల్లి వేడుకగా మెగా పేరెంట్ లెక్చరర్ మీటింగ్

### పారిజాలైన విద్యార్థి తల్లిదండ్రులు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 26)కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా పేరెంట్స్ లెక్చరర్ మీటింగ్ శుక్రవారం జరిగింది.దీనికి పెద్ద సంఖ్యలో పేరెంట్స్ హాజరై విజయవంతం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పేరెంట్స్ లెక్చరర్ల మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ కి వైరా నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే రామదాసు నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల అకాడమిక్ నాన్ అకాడమిక్ అంశాలను చర్చించడం జరిగింది. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పేరెంట్స్ కు అందించడం జరిగింది.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం పలు సలహాలు, సూచనలను పేరెంట్స్ నుండి స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం పేరెంట్స్, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలను కూడా తల్లిదండ్రులు విద్యార్థులు ఎమ్మెల్యే స్టాఫ్ అందరూ హాజరై ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమం దిగ్విజయం చేసిన నా కళాశాల సిబ్బంది సుధారాణి మేడం వేణు గారు శ్రీనివాస్ రాజ్యలక్ష్మి దుర్గాప్రసాద్ వనిత పార్థసారథి యాకయ్య లక్ష్మీనారాయణ రమా కాసిం రాంబాబు బాబురావు షాజిదా కవిత కృష్ణవేణి యాకూబ్ పాషా సుధీర్ ఆఫీస్ నుంచి మదర్ ఖాసిం వెంకటేశ్వరరావు కావేరి సరస్వతి ఖదార్ దిగ్విజయం చేసినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను విద్యార్థులు తల్లిదండ్రులు 350 మంది హాజరయ్యారు

## భక్తి శ్రద్ధలతో దుర్గాదేవికి ఘనంగా విశేష కుంకుమార్చనలు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం బోనకల్ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద మహాలక్ష్మి అవతారం ఎత్తిన దుర్గాదేవి అమ్మవారికి ఘనంగా విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. అర్చకులు ఆదిత్య శర్మ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

## వెన్నవల్లి జిపిలో పోషక హార మాసోత్సవాలు

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 26 :



శుక్రవారం చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని వెన్నవల్లి జిపి నందు పోషకా హార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ ప్రతి గర్భిణి దశ నుండి పౌష్టికాహారం తీసుకోవాలని రక్తహీనతకు తగు జాగ్రత్తలు పాటించాలని పరిశుభ్రతలు పాటించాలని పౌష్టికాహార విలువల గురించి గర్భిణీలకు బాలింతలకు పిల్లల తల్లిదండ్రులకు సూచనలు చేయడం జరిగినది .అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన కార్యక్రమంలో నిర్వహించడం జరిగినదిఈ కార్యక్రమంలో వెన్నవల్లి టీచర్స్ ఝాన్సీ కమల జ్యోతి పుష్ప ఆయాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం నేటి తరంకు ఆదర్శం

### –జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





చాకలి ఐలమ్మ జీవితం నేటి తరం కు ఆదర్శమని బీజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో శు క్రవారం చాకలి ఐలమ్మ జయంతి ని ఘనంగా నిర్వహించారు. అమె విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రజకార్ల పై సాగించిన పోరాటం ను గుర్తు చేశారు. భూస్వాముల కు వ్యతిరేకంగా చేసిన ఉద్యమాలు చేసి భూ పోరాటం కు నాంది పలికారని అన్నారు.ఈ కార్యక్రమంలో నరేందర్, షర్ఫుద్దీన్,మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్.మల్లెబోయిన గోవిందరావు.బాజా రామకృష్ణ.సూరేపల్లి జ్ఞానరత్నం,సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి. సూరిబాబు,రాధాకృష్ణ, పుట్టా సత్యనారాయణ, కొండలరావు,క్రాంతి, వెంకటేష్ తదితరులు.

# 48 వ డివిజన్‌లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## - దుర్గామాత పల్లకి సేవ





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ప్రజలందరూ సుఖసంతోషాలతో సుబీక్షంగా ఉండాలని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర పాలక సంస్థ 48వ డివిజన్ వెంటేశ్వర నగర్ లో గత నాలుగు సంవత్సరాలుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు బతుకమ్మ సంబరాలు 48వ డివిజన్ ప్రాంత మహిళలు యువత 48వ డివిజన్ నందు తోట రామారావు కుటుంబం ప్రస్తుత 48వ డివిజన్ బిఆర్ఎస్ కార్పోరేటర్ తోట గోవిందమ్మ, కుమారులు తోట రమేష్ కుమార్, లక్ష్మణ్ కుమార్ అల్లుడు కూతురు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి బతుకమ్మ ఉత్సవా సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.దేవి శరన్నవరాత్రి, సంబరాలు డివిజన్ పరిధిలోని యువత సాయ సహకారలతో అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ?? నేపధ్యంలోనే దుర్గా మాత పల్లకి సేవ కోలాహలంగా ఆటపాటలతో మహిళలు కోలాట నృత్యాలతో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు, నిర్వహించి డివిజన్ ప్రాంత వీధుల్లో అమ్మవారి పల్లకి సేవ భారీ ఊరేగింపు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ సుభీక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని,దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేయి మంది మహిళలతో కుంకుమ పూజ, రోజు శనివారం చండీయాగం,ఆదివారం పదివేల మందికి మహాన్నదానం వంటి కార్యక్రమాలు జరుతాయని ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ శెట్టి మానస ధరణి, బింగి రవి, రవీందర్ గోపాల్, వీరభద్రం, చిట్యాల శివ,కాటం సంపత్, వీడాల సందీప్, మాధవరావు, యాదగిరి, మోటే నాగేశ్వరరావు, వీరా బాబు, వినయ్,ప్రవీణ్, కునుపూరి మహేష్, కునుపూరి మధు రాజేంద్రప్రసాద్,దొడ్డ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం స్ఫూర్తి కోసం

## ఒక పలకా, ఒక బలపం, ఒక పుస్తకం కి విశేష స్పందన



**కల్లూరుసెప్టెంబర్27( సూర్య న్యూస్)**
స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు పిలుపుమేరకు ఒక పలక, ఒక బలపం,ఒక పుస్తకం కి దాతలు ముందుకొస్తున్నారు. ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థులు నేను సైతం స్ఫూర్తి కోసం అంటూ తమ వంతుగా నోట్ బుక్స్, పెన్నులు, పెన్షన్లు స్ఫూర్తి ఫౌండేషన్కు విరాళంగా ఇస్తున్నారు.
అందులో భాగంగా శుక్రవారం నెలకుర్తి అజయ్ కుమార్ ఎంబీబీఎస్ విద్యార్థి 30 నోట్ బుక్స్, కొత్తపల్లి సిరి 25 నోట్ బుక్స్ ,గొడ్ల రాంబాబు తన తల్లి జ్ఞాపకార్థం 30 నోట్ బుక్స్,గొడ్ల సంధ్యారాణి50నోట్ బుక్స్,గోదా పార్థు50నోట్ బుక్స్ ఫౌండేషన్కు అందించి తమ ఉదార స్వభావాన్ని తెలియజేశారు. లక్ష పుస్తకాల లక్ష్యమే ధ్యేయంగా దాతలు ముందుకు వచ్చి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం పాటి కృష్ణ,తెల్లపుట్ట రాంబాబు, కొత్తపల్లి ఏసు, గొడ్ల రాంబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో

## -దేవీ నామస్మరణతో పులకించిన ప్రాంగణం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం మహా చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జొన్నాభట్ల ప్రసాదశాస్త్రి ఆధ్వర్యంలో మహా చండీ క్రతువు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం దేవీ నామ స్మరణతో పులకించింది.దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు చండీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గోళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలు నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు కడారు వెంకటేశ్వరావు,పోలంపల్లి పిచ్చయ్య,మరికంటి రమేష్,గండు సైదులు, బొల్లం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో అమ్మ వారు దర్శనమిచ్చారు.ప్రతీ మండపం లో దుర్గాదేవి కి నగదు తో అలంకరించారు. మహిళ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని మోటాపురం లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్,కాంగ్రెస్ మండల నాయకులు రావెళ్ల కృష్ణారావు,బెల్లం వాసు, టీడీపీ నాయకులు భాగం మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలు కలిగిన ఆహారంపై కామేపల్లిలో ర్యాలీ, ప్రతిజ్ఞ

## కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ లక్ష్మి



**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి హరిజనవాడ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం సందర్భంగా తల్లులకు పోషకాహారం పై శుక్రవారం అవగాహన కల్పించారు.రెండు సంవత్స రాల లోపు పిల్లల పోషణ,వారి అభివృద్ధి,రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు ఈ సందర్భం గా కామేపల్లి ఐసిడిఎస్ సర్కిల్ సూపర్వై జర్ పారుపల్లి లక్ష్మి అవగాహన కల్పిం చారు.అనంతరం ఆమె మాట్లాడుతూపోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసు కొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.తల్లి పాలే బిడ్డకు అమృతం అన్నారు.తల్లు లు పిల్లలకు రెండేళ్లు పాటు పాలు అం దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ,గర్భిణీలు,తల్లులు,మహిళలు పాల్గొన్నారు.గోపాలపురం అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆర్ బి ఎస్ కే డాక్టర్, అంగన్వాడీ టీచర్ వై.జ్ఞానమ్మ,సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లపూడి లో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి



**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
మండల పరిధిలో గొల్లపూడి గ్రామంలో తెలంగాణ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా సంఘం జిల్లా కార్యదర్శి ఈలప్రోలు వెంకటప్పయ్య చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపూడి రజక సేవా సంఘం గ్రామ అధ్యక్షుడు తిరుమలదాస్ రామకృష్ణ,రజక కుటుంబ సభ్యులు జీడిమెట్ల పుల్లారావు, గుగ్గిళ్ళ వేణు, గుగ్గిళ్ళ వంశీ, తిరుమల దాస్ మనిధర్ గ్రామ పెద్దలు వదినేపల్లి శ్రీనివాసరావు, షేక్ జానీ, దొబ్బల వినయ్, మల్లెలనాగరాజ్,కొర్లగుంట మురళి,చింతల రామకృష్ణ,షేక్ కరిముల్లా,షేక్ లాల్ అహ్మద్,చికెన్ కొట్టు నాగేశ్వరావు బొమ్మిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొడవర్తి రామారావు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): ప్రముఖ వ్యాపారవేత్త, ఖమ్మం మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి ధర్మపత్ని గౌరమ్మ కాలం చేసి ఆరు నెలలు గడవకముందే రామారావు కూడా మృతి చెందడం ఇటు ఖమ్మం వ్యాపార రంగం తో పాటు వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపార, సేవారంగాల్లో చేసిన కృషిని కొనియాడుతూ, అనేక దశాబ్దాలుగా వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసి అందరితో కలివిడిగా మెలిగారని గుర్తుచేశారు. రామారావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# హత్య కేసులో వీడిన మిస్టరీ.....

-నలుగురు నిందితుల అరెస్ట్

-చాకచక్యంగా హత్య కేసును చేదించిన మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ దోమల రమేష్

మధిర, సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో ఈనెల 8వ తేదీ రాత్రి బాలసాని మురళి (35) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించగా అట్టి కేసు విషయమై మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ సారధ్యములో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేసి కేసును హత్యగా తేల్చి హత్యకు పాల్పడ్డ నలుగురు ముద్దాయిలను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. నిందితుల వివరాలు 1)దుగ్గిరాల కార్తీక్, 2)బొజ్జ గాని వెంకటేశ్వర్లు (అలియాస్ పొట్టోడు) , 3)బాలసాని మాధవి (అలియాస్ ముత్తమ్మ) (మృతుని భార్య,) 4) మానుపుడి గోపాల్ రావు (అలియాస్ రాజు అలియాస్ మేడ గోపి అలియాస్ మేడా గోపాలరావు ) లను అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో మధిర టౌన్ ఎస్సై లు కిషోర్, చంద్రశేఖర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత...



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురానికి చెందిన మేళ్లచెరువు కవితకు రూ . 76వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించింది. ఈ చెక్కును అక్కడి స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు మిడికంటి చిన్న వెంకట్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, వెంపటి సురేందర్, మండల పార్టీ నాయకులు దండి రంగారావు ,మామిడి సుదర్శన్ రెడ్డి ,దొంతగాని వెంకన్న, మేళ్లచెరువు రవి, ఏఐటీయూసీ నాయకులు వేర్పుల బ్రహ్మం, మేళ్లచెరువు గురవయ్య, వేర్పుల శ్రీను, యువజన సంఘ నాయకులు దండి రవి ,మామిడాల కిరణ్, మేళ్లచెరువు సాయి ,మిర్యాల నరుణ్ తేజ్, గుండె శ్రవణ్ కుమార్ ,మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, మేళ్లచెరువు తరుణ్ , సీనియర్ నాయకులు ఘనపారపు లక్ష్మీనారాయణ, రామ్ శెట్టి మహేష్ పాల్గొన్నారు.

# ఓటిపిలు, బ్యాంకు ఖాతా వివరాలు ఇతరులకు తెలపవద్దు

-సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... సైబర్ నేరగాళ్ల వలలో పడద్దని ఆన్లైన్ మెసేజ్లుకు స్పందించి ఓటిపిలు ఎవరికి షేర్ చేసి సైబర్ మోసగాళ్ల చేతిలో మోస మోసపోవద్దని పోలీసులు అనేక మాధ్యమాల ద్వారా అనేక మార్లు హెచ్చరిస్తున్నా చదువుకున్న వారు కూడా కొందరు అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. బ్యాంకులు ఎటువంటి ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఫోన్ చేసి ఖాతాదారుడిని అడగదని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా కూడా సైబర్ మోసగాళ్ళ చేతిలో మోసపోతూనే ఉన్నారు. పెనుబల్లి మండలంలో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి డబ్బులు పోగొట్టుకున్న ఘటనపై వీఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన వేముల సుబ్బారావు అనే వ్యక్తికి ఎస్బిఐ కస్టమర్ కేర్ నుండి మాట్లాడుతున్నామని ఫోన్ వచ్చింది. క్రెడిట్ కార్డు లిమిట్ పెరిగిందని క్రెడిట్ కార్డుని అప్డేట్ చేయాలని ఓటిపి వస్తుందని ఆ ఓటీపీని తెలపాలని చెప్పడంతో సదరు వ్యక్తి దానిని నమ్మి ఓటిపిలు ఇతర వివరాలు చెప్పి తన ఖాతా నుండి రూ 22,000 డబ్బులు పోగొట్టుకుని మోసపోయానని గ్రహించి1930కి ఫోన్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులని ఆశ్రయించాడు. బ్యాంకు ఖాతాదారులు బ్యాంకుల నుండి వివరాలను ఫోను ద్వారా వాట్సాప్ లో ద్వారా అడగరని అపరిచిత వ్యక్తుల, సంస్థల వాట్సప్ లో వచ్చే మెసేజ్లను తెరవ వద్దని పోలీసు వారు హెచ్చరిస్తున్నారు. అటువంటి ఫోన్ కాల్స్, మెసేజ్ లు వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

# పూలతో పూజించే ఆడబిడ్డల పండుగ బతుకమ్మ

తెలంగాణ సంస్కృతి ప్రతీక బతుకమ్మ పండుగ : డాక్టర్ యలమంచిలి రమాదేవి





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ యలమంచిలి రమాదేవి అన్నారు. సీఐటీయూ అనుబంధ మిర్చి ఖరీదు శ్రామిక మహిళా సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం త్రీ టౌన్ మిర్చి మార్కెట్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ మహిళలు సమూహంగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఈ పండుగకు రెండు వేల ఏళ్ల చరిత్ర ఉందని, కాకతీయుల కాలంలో విస్తృతంగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. బతుకమ్మ పండుగలో గౌరమ్మను పూజిస్తారని, ఇది త్రిమూర్తుల రూపమని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాసరావు, ఐద్వా త్రీ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు బి. సునీత, పి. సులోచన, మహిళా సంఘం నాయకురాళ్లు భూక్యా సుభద్ర, హెచ్. లక్ష్మి, పాశం సైదమ్మ, కర్రీ లక్ష్మి, బండి మాధవి, బట్టు లక్ష్మి, ఎస్.కే. పెద్ద బేబీ, ఏకమ్మ, మంగమ్మ, ధనమ్మ, సీఐటీయూ నాయకులు ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

-అమ్మవారికి రూ.16.50 లక్షలతో అలంకరణ

-కుంకుమ పూజకు హాజరైన మహిళలు



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.... మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటు న్నారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ధనలక్ష్మికి భక్తులు ఘనంగా పూజలు చేశారు.

**రూ.9లక్షలతో అమ్మవారికి అలంకరణ**

జీళ్ళచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి భజనమండలి ఆధ్వర్యంలో కొత్త బజార్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద అమ్మవారికి రూ.9లక్షలతో అలంకరించారు. 500, 100, 50, 20 నోట్లు, 10, 5 రూపాయల బిల్లలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం రాత్రి ఏర్పాటు చేసిన కుంకుమ పూజకు భారీగా మహిళలు హాజరైయ్యారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

**రూ.7.50 లక్షలతో అలంకరణ..**

జీళ్ళచెరువు గ్రామంలోని రామాలయం బజారులో శ్రీ శ్రీ రామభక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవరోజు ధనలక్ష్మి అవతారంలో భాగంగా అమ్మవారికి రూ.7.50 లక్షలు డబ్బులో అమ్మవారికి అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణి చేశారు.

# నేడుఏ మ్మెల్యేచే చెక్కుల పంపిణీ కార్యక్రమం



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ ది.27.9.2025 ఉదయం 10.00 గంటలకు కామేపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదిక నందు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం కలదు కావున గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ పార్టీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, ఆయా గ్రామాల సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు మరియు, కళ్యాణ లక్ష్మి లబ్దిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు**






అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట పట్టణంలో ఐలమ్మ 130వజయంతివేడుకలుఅశ్వారావుపేట రజక సంఘం మండలఅధ్యక్షుడు బుక్కూరి బుజ్జిబాబు ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. నేడు అశ్వారావుపేట లో రజక వృత్తిదారులు అందరూ కలిసి మమేకమై భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 300 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈరోజు చాకలి ఐలమ్మ ది 130వ జయంతి ఈ సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పేట లోని శ్రీశ్రీ కళ్యాణ మండపం నుండి స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి రింగ్ రోడ్ సెంటర్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఇందుకు గాను తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు తెలంగాణ వాషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ నుంచి 10 లక్షల రూపాయలు కూడా మంజూరు చేసింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు ఇద్దరు చైర్మన్లు, 25 మంది వైస్‌చైర్మన్లు, 30 మంది కన్వీనర్లు, 19 మంది కోకన్వీనర్లతో ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది, అని తెలియజేశారు. అశ్వారావుపేట లో గత కొన్ని సంవత్సరాలుగా రజక సంఘం ఏర్పాటుచేసి ఎన్నో కార్యక్రమాలు సంఘం ద్వారా సంఘ సభ్యులకు అందిస్తున్నారు. ఈ జయంతి వేడుకల్లో అశ్వారావుపేట రజక సంఘం ప్రెసిడెంట్ బుక్కూరి బుజ్జిబాబు, వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి ఆదినారాయణ, ప్రచార కార్యదర్శి పల్లంటి రాంసాయి, సెక్రటరీ గాడిచర్ల శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి అప్పన్న , తలుపుల నాగేశ్వరరావు , పోతిరెడ్డిపల్లి వెంకటేశ్వరరావు, నరసింహారావు, అల్లాడి నారాయణ, గుమ్మడి శ్రీనివాసరావు, టేకు చిన్న ,రాయల కృష్ణ, అల్లాడి వరలక్ష్మి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ 1లక్ష55 వేల 5వందలతో అమ్మవారికి అలంకరణ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 5వరోజున అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారం సందర్భంగా టేకులపల్లి బ్రహ్మంగారి వీధిలో బీ ఆర్ ఎం జీవి యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రూ 1లక్ష55 వేల 5 వందలతో అమ్మవారికి అలంకరణ నిర్వహించారు.

## మండలంలోపలుఅభివృద్ధి పనులకుశంకుస్థాపన



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య శుక్రవారం శంకు స్థాపనలు చేశారు. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మతు పనులకు కోటి రూపాయలు, దాసు తండా గ్రామపంచాయతీలోని రేగులతండా బంగారుమైసమ్మ వరకు బీటీ రోడ్డు, పెట్రాంచెలక స్టేజీ బీటీ రోడ్డు కు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు చేశారు . పెట్రాంచెలకలో ఇందిరమ్మ ఇండ్లు రాలేదని, ఇండ్లు లేనివారికి రాలేదని గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీలో ట్రాక్టర్ ద్వారా చెత్త తీయట్లేదని సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ కోరం సురేందర్, బేతంపూడి సొసైటి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, రెనో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో గుగులోత్ భద్రు, నాయకులు సంజయ్, సర్దార్, ఈది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనంఘనంగా శుక్రవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.సులోచన రాణి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను, ఎటువంటి లోటు లేకుండా ,అన్ని సదుపాయాలు కల్పించుటకు సిద్ధంగా ఉందని ,ఇందులో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య డిజిటల్ బోర్డ్స్ సౌకర్యాన్ని, సైన్స్ విద్యార్థుల కొరకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వారిచే ఎంసెట్, నీట్ క్లాసులను ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు అందించడం, టెలి మానస్ ద్వారా విద్యార్థుల సమస్యలకు పరిష్కారం, మానసిక ప్రశాంతత కొరకు యోగ, అదే విధంగా స్టూడెంట్స్, కౌన్సిలర్లకు శిక్షణ ఇప్పించి, విద్యార్థులకు ప్రతి కళాశాలలో అందుబాటులో ఉంచడం తో,పాటు మానసిక ఉల్లాసం కొరకు వారంలో ఒకసారి క్రీడలు కూడా నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు కళాశాలలోని అన్ని సదుపాయాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు . విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లలను ,ప్రతిరోజు కూడా కళాశాలకు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కళాశాలలో సైన్స్ ల్యాబ్స్ గ్రంథాలయం లోని విలువైన పుస్తకాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, బాబురావు, వేణుగోపాల్ ,శంకర్ రావు ,శ్రీనివాసరావు, యాకూబ్ ,వరలక్ష్మి ,ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు ,సాంబయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రకృతి రక్షనే ప్రజల రక్షణగా బహుజన బతకమ్మ

**-తెలంగాణ అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క**



గుండాల,సూర్య (మేజర్‌న్యూస్)- ప్రకృతి విధ్వంసం అంటే అడవులతో పాటు నాగరికత విధ్వంసమేనని,అందుకే ప్రకృతి రక్షనే ప్రజలకు రక్షణగా బహుజన బతుకమ్మ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని తెలంగాణ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు, బహుజన బతుకమ్మ నిర్వాహకులు విమలక్క అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జయశంకర్ నగర్, యాపల గడ్డలో ఉత్సాహపూరిత వాతావరణంలో మహిళలతో బహుజన బతుకమ్మను ఆడి బహుజన బతుకమ్మ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రకృతిని, ప్రకృతి సంపదను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఆటపాట మాటతో ప్రారంభించి చివరిగా ఉప్పల్ మండల కేంద్రం లో ముగింపు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రకృతి విద్వాంసానికి వ్యతిరేకంగా చైతన్యవంతులై ప్రకృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ సభ్యులు,రుద్ర, మల్సూర్, సమ్మయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## భవానీల పూజలో పాల్గొన్న కొనుసోతు చిట్టిబాబు ధనలక్ష్మి దంపతులు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో భవాని మాలదారూలు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ రాజకీయ సీనియర్ నాయకులు కునుసోతు చిట్టిబాబు ధనలక్ష్మి దంపతులు పాల్గొని భవాని మాలదారుల పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమాన్ని భవానీలతో పాటు సందడి చేశారు. ఈ క్రమంలోనే వారి నివాసం వద్ద ఏర్పాటుచేసి నీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొనసోతు చిట్టిబాబు మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.



# అస్తవ్యస్తంగా ఉన్నా రహదారులు

-పట్టించుకోని ప్రజా ప్రతినిధులు...
-ఇసుకాసురుల అత్యాశకు 120 కిలోమీటర్ల జాతీయ రహదారి ధ్వంసం.
-గడిచిన రెండేళ్లలో అనేక ప్రమాదాలు..
-భద్రాచలం నుండి వెంకటాపురం వరకు జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలి...
-ఈనెల 29న పాదయాత్ర చేపట్టనున్న సిపిఎం..
-మీడియా సమావేశంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు...



భద్రాచలం ఆర్సి,సూర్య (మేజర్న్యూస్)– భద్రాచలం నుండి వాజేడు మండలం వరకు జాతీయ రహదారి అస్తవ్యస్తంగా తయారైన ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన పాత్రికేయుల సమావేశంనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల అసమర్థత వల నే 120 కిలోమీటర్ల జాతీయ రహదారి హస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ అసమర్థత వల్లే భద్రాచలం నుండి వాజేడు వరకు జాతీయ రహదారి పూర్తిగా ధ్వజమైందన్నారు.. ప్రధానంగా ఇసుక లారీల కారణంగానే ఇంత పెద్దఎత్తున రహదారి విధ్వాంసం జరిగిన ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. గడిచిన రెండేళ్లలో ఇసుక లారీలతో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని అంతేకాకుండా రోడ్డుపై ఏర్పడ్డ గుంతలతో ద్విచక్ర వాహనాలు ఆటోలు భారీ వాహనాలు అనేక ప్రమాదాలకు గురైనాయని, ఇన్ని ప్రమాదాలు జరిగినా ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని మచ్చ వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఇంకెంత మంది ప్రాణాలను బలి కొంటే ప్రభుత్వ పెద్దలు స్పందిస్తారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే సొంత గ్రామాలలో సైతం రహదారులు పూర్తిగా దెబ్బ తిన్నాయని, నియోజవర్గ రహదారుల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రిని కలిసాను తప్ప పార్టీ మారలేదని బహిరంగ ప్రకటన చేసిన ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సొంత మండలం దుమ్ముగూడెం, సొంత గ్రామాలలో సైతం అంతర్గత రహదారులు అత్యంత దారుణంగా తయారయ్యాయని దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద జాతీయ రహదారి కనుమరుగైపోయిందని అయినా ఎమ్మెల్యే స్పందించకపోవడం దేనికి సంకేతమో చెప్పాలని మచ్చ ప్రశ్నించారు.

**-రోడ్లను పరిరక్షించాల్సిన బాధ్యత ఇసుక కాంట్రాక్టర్లపై లేదా..?**

ఇసుక టెండర్ ప్రక్రియలోనే రహదారుల పరిరక్షణ బాధ్యత కూడా సంబంధిత ఇసుక సొసైటీలపైనే ఉంటుందని స్పష్టంగా ఉన్నప్పటికీ రైజింగ్ కాంట్రాక్టర్లు దాని విస్మరిస్తున్నారు కనీసం మైనర్ మరమ్మతులు కూడా చేయకపోవడం దారుణమన్నారు.. ఎవరికి ఇయ్యాల్సిన ముడుపులు వాళ్లకి ఇస్తున్నాము కనుక మమ్మల్ని ఎవరేం చేయలేరని ప్రభుత్వ పెద్దల అండదండలతో ఇసుక కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. జాతీయ రహదారి తో పాటు గ్రామాలలో అంతర్గత రోడ్లను మరమ్మతులు చేపట్టాలని గత ఆరు నెలలుగా సిపిఎం ఆధ్వర్యంలో అనేక రకాలుగా పోరాటాలు నిర్వహిస్తున్నాం గత నెలలో దుమ్ముగూడెం తూర్పాక వద్ద జాతీయ రహదారిపై సుమారు నాలుగు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. దుమ్ముగూడెం చర్ల మండలాలలో అనేక గ్రామాలలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో తమ నిరసనను తెలియజేశారు. ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు సైతం దండాలు పెట్టి దరఖాస్తులు ఇచ్చాము అధికారులు కలిసి విన్నపాలు అందించాం అయినా ఇటు ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం సోశ నీయమన్నారు..

**-జాతీయ రహదారి పరిరక్షణ కోసం మహాపాదయాత్ర..**

ఇసుక లారీల కారణంతో పాడైపోయిన రహదారులను ఇసుక కాంట్రాక్టర్లు బాగు చేయాలని,దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 1000 మందితో మహా పాదయాత్రను నిర్వహిస్తున్నామని ఉదయం 9 గంటలకు లక్ష్మీనగరం వద్ద ప్రారంభమయ్యే మహాపాదయాత్ర మధ్యాహ్నం మూడు గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటుంది. అక్కడ సబ్ కలెక్టర్ స్పష్టమైన హామీ ఇచ్చే అంతవరకు మా నిరసనను కొనసాగిస్తాం.

**-మహా పాదయాత్రకు విస్తృత ప్రచారం..**

మహా పాదయాత్ర విజయవంతనికి ఇప్పటికే దుమ్ముగూడెం మండలంలో ప్రతి గ్రామాన విస్తృత జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు పట్టణంలో కూడా ఆయా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నాం రైతుల నుండి సామాన్య ప్రజల నుండి అపూర్వ స్పందన ఈ మహా పాదయాత్రకు వస్తుంది ప్రధానంగా రహదారుల విద్యాసాన్ని పట్టించుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నప్పటికీ వారు స్పందించని నేపథ్యంలో సిపిఎం చేస్తున్న ఈ పోరాటానికి అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని చెప్పాలి. ఈ మహా పాదయాత్రలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం బి నర్సారెడ్డి తోపాటు జిల్లా కమిటీ సభ్యులు నియోజకవర్గ ముఖ్య నాయకత్వం మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారని మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం.బి నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పారేల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

-మహిళలతో బతుకమ్మ పాటలకు కదంతొక్కిన ఎమ్మెల్యే
-ఊరేగింపులో తలపై బతుకమ్మను మోసిన వైరా ఎమ్మెల్యే



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని వెంగన్నపాలెం గ్రామం బొడ్రాయి సెంటర్ వద్ద గురువారం రాత్రి దుర్గాదేవీ నవరాత్రి వేడుకల్లో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ పాల్గొన్నారు. అమ్మవారిని రాందాస్ నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే ను మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మహిళలు జరుపుకుంటున్న బతుకమ్మ వేడుకను తిలకించారు. వారిని ఉత్సాహపరచేందుకు మహిళలతో కలసి బతుకమ్మ పాటలకు డాన్స్ చేసారు. అనంతరం బతుకమ్మ ను తలపైకి ఎత్తుకుని ప్రధాన వీధి వెంట ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సిరంశెట్టి రామారావు, దుద్దుకూరు నరసింహారావు, నర్వనేని పుల్లారావు రామిశెట్టి నాగేశ్వరరావు, గుంటక నరసింహారావు, పురస్తపురపు శ్రీను, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి అన్వేష్, శ్రీకాంత్, యాకయ్య, శేషాద్రి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర సర్జరీకి రూ లక్షా 10వేలు ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే జారె



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పోకలగూడెం గ్రామానికి చెందిన ముత్తిని లావణ్య హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆమె శస్త్రచికిత్స కోసం అవసరమైన రూ 1లక్ష 10వేలను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించి స్వయంగా ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసి సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా సూచించారు.ూూ×జూూ

## ధర్మ యుద్ధం చలో భద్రాచలం భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**-ఆదివాసి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ,మైపతి అరుణ్ కుమార్**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్న్యూస్)– చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆళ్లపల్లి మండల ఆదివాసీలు చలో భద్రాచలంలో 28న జరగబోయే ధర్మ యుద్ధ బహిరంగ సభకు పలు గ్రామాల నుంచి దొర పటేల్, యూత్ పెద్దలు సమైక్యతతో బయలుదేరడానికి సిద్ధమవుతున్నారు. మర్కోడు మొదలుకొని మండల కేంద్రం నుంచి రాయపాడు వరకు పలు గ్రామాలలో ధర్మ యుద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. పెద్దూరు శ్రీ రెక్కల రామక్క ఆలయ ప్రాంగణం దగ్గర ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు పాయం రమేష్ ఆధ్వర్యంలో ధర్మ యుద్ధం పోస్టర్లను ఆదివాసి జేఏసీ చైర్మన్ చుంచురామకృష్ణ,తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్లుగా లంబాడాలు ఆదివాసిల రిజర్వేషన్లు పొందుతూ ఉద్యోగ ఉపాధి వైద్య విద్యలో ఆదివాసీల అవకాశాలను పొందుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు లంబాడీలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని డిమాండ్ చేశారు. ఆదివాసి భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కొమరం రాంబాబు, వెంకటకృష్ణ, కోపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య, మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, నాగరాజు, వినోద్,బాను, ఏడుల్ల రమేష్,పాయం సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, పలువురు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## కేఓసిలో సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పర్యటన

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న శుక్రవారం ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓసిలో స్థలాలను పరిశీలించారు. ఈ మేరకు అక్కడ జరుగుతున్న పనులను యస్ఓటూ జియం రామస్వామిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గుఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గురవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అలాగే బొగ్గునాణ్యత సామర్థ్యం పెంచి బొగ్గుఉత్పతి అయ్యేలాగా చూడాలని అలాగే ఉద్యోగులకు రక్షణపరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి రవాణా చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి తగుజాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మేనేజర్ శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ వి.బ్రహ్మం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సూర్య
శనివారం 27, సెప్టెంబర్ 2025

# చిల్లర దుకాణాల చిల్లర దందా ..వినియోగదారుల జేబులు ఖాళీ

- ప్రశ్నిస్తే గొడవకు దిగుతున్న షాపు యజమానులు
-రౌండ్ ఫిగర్ పేరుతో సిగరెట్లపై రూ 3- 5 లు అదనంగా వసూలు
-అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారుల ఇష్టారాజ్యం



అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని పాన్ షాపులు, చిన్న చిన్న గల్లీ దుకాణాలు, చిల్లర షాపుల్లో ఎంఆర్పి కంటే ఎక్కువ ధరలకు వస్తువులు అమ్మే దందా విస్తరిస్తోంది. ప్యాక్ చేసిన వస్తువులపై ముద్రించిన గరిష్ట చిల్లర ధరను (ఎంఆర్పి) పట్టించుకోకుండా, ప్రతి వస్తువుపై రూ 2 నుంచి 5ల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. గల్లీ దుకాణాల్లో రోజువారీ అవసరమైన పప్పు, ఉప్పు, నూనె, పాల ప్యాకెట్లు, పిల్లలకు సంబంధించిన చిరుదిల్లు, చాక్లెట్, పానీయాలు, సిగరెట్లు ఇలా ఒక్కటే కాదు ప్రతి వస్తువుపై వినియోగదారులు అదనపు భారాన్ని మోయాల్సి వస్తోంది. వానాకాలంలో సైతం కూలింగ్ రేట్లు అని చెప్పి ఐదు నుంచి పది రూపాయలు అధికంగా కూల్ డ్రింక్స్ పై వసూలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇదే కాకుండా నాణ్యతలేని సరుకులు విక్రయించడం వల్ల ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు తక్కువయ్యి అప్పుగా తీసుకున్న సరుకులకు కూడా ఎక్కువ మొత్తాన్ని చూపించి తిరిగి వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాన్ షాపులు, చిన్న చిన్న గల్లీ దుకాణాలు, చిల్లర షాపుల్లో ఒక సిగరెట్ ధర రూ 7లైతే రూ 10లు, రూ 12 లైతే రూ 15 లు, రూ 17 లైతే రూ 20 లు వసూలు చేస్తున్నారు. అదనంగా తీసుకున్న డబ్బు గురించి అడిగితే గొడవకు దిగుతున్నారు అని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-చర్యలు శూన్యం:**

చట్టపరంగా చూస్తే, లీగల్ మెట్రాలజీ చట్టం – 2009, వినియోగదారుల పరిరక్షణ చట్టం–2019 ప్రకారం ఎంఆర్పి కంటే ఎక్కువ ధర వసూలు చేయడం నేరం. అయినప్పటికీ అధికారులు ఈ దుకాణాలపై చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారులు మరింత ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

-వినియోగదారుల డిమాండ్:

చిల్లర దుకాణాల దందా ఇక ఆగాలి, లేకపోతే వినియోగదారుల జేబులు ఖాళీ అవుతూనే ఉంటాయి అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. తక్షణమే అధికారులు తనిఖీలు జరిపి అక్రమంగా వ్యవహరించే షాపులను మూసివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ దినేష్ నియామకం





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం నవభారత్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథి గా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ పాల్గొని వారి చేతుల మీదుగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా,ధరావత్ దినేష్ ను నియమించారు.అదేవిధంగా కార్యదర్శిగా కళ్యాణ్, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శిగా బట్టు మంజులను నియమించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మా లంబాడి సామాజిక వర్గంపై మా ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా సోదర గిరిజన తెగ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతున్నారని, అసత్య ప్రచారాలు చేస్తూ సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం ఇప్పటికైనా మానుకోవాలన్నారు. ఈనెల 28న లంబాడి ఆత్మగౌరవ సభ చలో మానుకోట కు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు భూక్యా బాబూలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ నాయక్,జిల్లా యువ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ భరత్ నాయక్ ,విద్యార్థి సేన రాష్ట్ర కార్యదర్శి బానోత్ సైదులు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి దినేష్ నాయక్, లావుడ్య సత్యనారాయణ , వీరు నాయక్,శ్రీకాంత్ నాయక్, ధర్మ జాగరణ శంకర్ మహారాజ్, సురేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్, ఏడిఎంఈ డా. ఎం. శ్రీహరి రావు మార్గదర్శకత్వంలో బతుకమ్మ వేడుకలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని డా. వనిత యెల్డి అందంగా నిర్వహించి, తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించారు. అధ్యాపకులు డా. కె.వి. రామణమూర్తి (వైస్ ప్రిన్సిపాల్), డా. కె. రాజ్‌కుమార్ (వైస్ ప్రిన్సిపాల్), డా. టీ. శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ వివిఎం కోటేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ అమ్మణి, లక్ష్మీ బాయి,కృష్ణవేణి, కే ఎన్ ఆర్ యూ హెచ్ ఎస్ నుండి విచ్చేసిన బాహ్య పరీక్షకులు మరియు 450 మంది మెడికల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పూల పండుగను ఏకత్వం, ఆనందం, భక్తి భావాలతో ఘనంగా జరుపుకున్నారు.



## ఈనెల 29న సింగరేణి ఉద్యోగుల 34% లాభాల వాటా జమ

**-ఐ ఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 29న సింగరేణి ఉద్యోగుల 34% లాభాల వాటా కార్మికుల ఖాతాలో వేయనున్నారని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఒక ప్రకటనలో తెలియజేసారు.సింగరేణి కార్మికుల లాభాల వాటా 34% తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కోల్ బెల్ట్ ఏరియా మంత్రులు ఎమ్మెల్యేలు, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, నాయకులు కలిసి యాజమాన్యంతో మాట్లాడటం జరిగింది. యాజమాన్యం లాభాల వాటా ఇచ్చే తేదీని ప్రకటించక పోవడంతో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోల్ కత్తా నుండి హుటా హుటిన హైదరాబాద్ సి.ఎన్.ఎండి ఆఫీస్ కి వెళ్లి సింగరేణి సీ.ఎన్.ఎండి ఎన్ బలరాం నాయక్ తో మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు.

# ప్రయత్నమే మన విజయం... గెలుపు, ఓటములు సహజం...

**–ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ...**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం టెన్నిస్ క్రీడా మైదానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన అభినంద సభకు ముఖ్యఅతిథిగా ట్రైని కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. సెప్టెంబర్ 21 ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా టెన్నిస్ టోర్నమెంట్ లో విజయం సాధించిన చిన్నారులను మరియు హైదరాబాద్ ఓపెన్ నేషనల్ టెన్నిస్ అండర్ 60 లో రన్నర్ ఆఫ్ సాధించిన అన్నం వెంకటేశ్వర్లను, అదేవిధంగా ఆల్ ఇండియా నేషనల్ ఆర్చరీ విభాగంలో ఎంపికైన వంశీని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ జీవితంలో ప్రయత్నం చేయడం అనేది ఆటల్లోనూ చదువులోనూ చాలా ముఖ్యమని తెలిపారు. ఉదాహరణగా నేను తెలుగు మాట్లాడుటకై చాలా ప్రయత్నం చేస్తూ ఉంటానని తద్వారా నాకు తెలుగు అనేది వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారులు కూడా తప్పకుండా వారి ప్రయత్నాన్ని వదలకుండా ఉంటే గెలుపోటములు మన వెన్న అంటూ ఉంటాయన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు క్రీడా మైదానంలో చేరుకోవడం పట్ల వారి తల్లిదండ్రుల కృషిని కూడా కొనియాడారు. కోచ్ డానియల్ రాంబాబుకు శాలువాతో సన్మానిస్తూ, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి విజయాలు పాల్వంచ ఏటిపి నుండి ఎన్నో అద్భుకోవాలని పిల్లలను దీవించారు. పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల పట్ల పిల్లలకు మా అసోసియేషన్ ద్వారా కావలసిన సౌకర్యాలు అందిస్తామని తెలియజేశారు. జిల్లా టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ జకరయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నే కాదు మిగిలిన జిల్లా వారితో కూడా టోర్నమెంట్ ఏర్పాట్లు మా సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ట్రైన్ కలెక్టర్ సౌరవ్ శర్మకు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ భాస్కర్, ట్రెజరర్ వంశీ, కబీర్, భద్రాచలం టెన్నిస్ అధ్యక్షులు దాట్ల రాజు, కుటుంబరావు, కోచ్ డానియల్ రాంబాబు,కృష్ణారావు, రాజ్ కుమార్, సతీష్, టెన్నిస్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చలో భద్రాచలం 28 న ఆదివాసీల ధర్మయుద్ధ సభను జయప్రదం చేయండి

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని 28 న భద్రాచలంలో జరుగు ఆదివాసీల ధర్మయుద్ధం సభను ఆదివాసిలందరూ జయప్రదం చేయాలని ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ కొమురం భీమ్ భవన్ లో సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆదివాసి సంఘాల జెఏసి సీనియర్ నేతలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు పేర్కొంటూ, ఎస్టీ రిజర్వేషన్ లన్ని లంబాడీలే కొల్లగొడుతున్నారని, చట్టబద్ధత లేని లంబాడీలను తొలగించే మలి దశ పోరాటంలో ఆదివాసి ప్రజానీకం పెద్దఎత్తున ధర్మయుద్ధ సభకు వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సీనియర్ నేతలు చీమల సూర్యనారాయణ, ఆదిమ ఆదివాసి సంక్షేమ హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాప అధ్యక్షులు సోయం సత్యనారాయణ ,తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు శెట్టిపల్లి రజనీబాబు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెమ్ నాగేశ్వరావు, జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరెం ప్రశాంత్,కలివేటి ప్రవీణ్,చుంచు వెంకటేశ్వర్లు,రిటైర్డ్ టీచర్ చీమల సూర్యం,కోలెం రామకృష్ణ,పడ్డం నాగరాజు,కోర్స దుర్గారావు, బొర్రాసుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 27, సెప్టెంబర్ 2025

# రామన్న గూడెం ఆదివాసీల భూములను వారికే అప్పగించాలి

**– వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలి**
**– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కచ్చుల రంగారెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మండలంలోని రామన్న గూడెం ఆదివాసీల భూములను వారికే అప్పగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యలు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరుగుతున్న రామన్నగూడెం ఆదివాసి రైతులు భూముల కోసం చేస్తున్న నిరవధిక దీక్ష శిబిరాన్ని శుక్రవారం సందర్శించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రైతంగానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట మండలంలోని రామన్నగూడెం ఆదివాసీలు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు అప్పటి ప్రభుత్వం 1981 1986, 1990, 1996 సంవత్సరాలలో అప్పటి ప్రభుత్వం పైనక పట్టా 107 మందికి ఇచ్చారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఈ రైతాంగం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నారన్నారు. ఈ రైతులందరికీ ప్రస్తుతం రైతుబంధు, రైతు బీమా, లాంటి ప్రభుత్వ పథకాలు కూడా అందుతున్నాయి. కానీ ఈ భూములను సాగు చేసుకుంటున్నా ఆదివాసి రైతులను ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా ఈ భూములలో వ్యవసాయం చేయనీయకుండా, వేసిన పంటలను ధ్వంసం చేస్తూ, రైతులు మీద అక్రమంగా కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారులు అయిన ఎమ్మార్వో, ఆర్డీవో, ఐటిడి పిఓల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఈ సమస్యకు పరిష్కారం చూపలేదన్నారు. ఈ భూముల విషయంలో రైతులందరూ హైకోర్టులో కేసు వేయగా హైకోర్టు వారు ఒక డైరెక్షన్ ఇచ్చిన ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకుండా 573.20 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారన్నారు. అందుకే ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఈ సమస్యకు పరిష్కారం దొరకనిపక్షంలో, ఎక్కడో మారుమూల ప్రాంతం నుండి 100 కిలోమీటర్ల దూరం ఉన్న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకి చేరుకొని ఆ గ్రామస్తులు అంత చిన్న, పెద్ద ,ఆడ, మగ, పిల్లలు అని తేడా లేకుండా గత 4 రోజులుగా నిరవధిక నిరసన దీక్షా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి రామన్నగూడెం భూ సమస్యను పరిష్కరించాలని, ఫారెస్ట్ అధికారులను ఆ భూముల నుండి ఖాళీ చేయించాలని, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ఆ రైతాంగానికి న్యాయం జరిగే వరకు, ఈ ప్రభుత్వం మీద సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము, జాటోత్ కృష్ణ, గోకినపల్లి ప్రభాకర్, బానోత్ ధర్మ, రామన్నగూడెం రైతులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి సమస్య పరిష్కరించాలి

**–సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



భద్రాచలం ఆర్‌ని, సూర్య( మేజర్ న్యూస్)–దుమ్ముగూడెం మండలం రామారావు పేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మాజీ సర్పంచ్ సోయం పార్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంకి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వల్ల పాడైన ప్రధాన రహదారి కి నిధులు కేటాయించాలని, ఈనెల 29న జరిగే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే మహా పాదయాత్రనకు పార్టీలకు అతీతంగా వందలాది మంది ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన రహదారి కి నిధులు కేటాయించే వరకు ఇసుక లారీలు తిరగకుండా ఆ పాలని. ఇప్పటివరకు రోడ్డు ప్రమాదంలో అనేకమంది మరణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదు అన్నారు. ఇప్పటికే అనేకసార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు గుంతలు పడిన చోట నాట్లు వేసి నిరసన కార్యక్రమాలు తెలపడం జరిగింది అయినా ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోవట్లేదు అందుకనే ఈ మహా పాదయాత్రకు పూనుకోవడం జరిగిందని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొడాలి లోకేష్ బాబు, మండల కమిటీ సభ్యులు సోడే రాంబాబు, శాఖ కార్యదర్శిలు వర్స చిన్నరావు,సోడి శ్రీనివాస్ రావు, వర్స వీరస్వామి, బోజ్జి, గోపాలరావు, సోడి వీరస్వామి, సీతారాములు, సర్వేశ్వరరావు, ధర్మరాజు, మంగమ్మ, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వక్రీకరణకు గురవుతున్న సాయుధ రైతాంగం పోరాటం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–వీర తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటాన్ని వక్రీకరిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు.చాకలి ఐలమ్మ 130 జయంతిని రజక సంఘం ఆధ్వర్యంలో సారపాక తాళ్ల గుమ్మూరు రైతు వేదిక హాల్లో చీమలపాటి కోటేశ్వరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ చిట్యాల ఐలమ్మ పోరాట పట్టం తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటం 1946 నుండి 1951 వరకుఐదు సంవత్సరాలు దొరలపై పోరాడిందన్నారు. ఐలమ్మ ఎర్రజెండా చేత పట్టుకొని కమ్యూనిస్టులు అండతో తన భూమిని రక్షించుకుందన్నారు. ఇనప నూరి రామచంద్రారెడ్డి ఐలమ్మ భూమిపై కన్నేసి కావాలని చూసాడని, భూమి పోరాటం లో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని, భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం నిరంతరం కమ్యూనిస్టుల అండతో పోరాడిన వీరనారి వని త ఐలమ్మ అని పేర్కొన్నారు. ఆమెకు అండగా నిలిచిన భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు సరోజం, ఎల్లారెడ్డి రవి, నారాయణ రెడ్డి ఆ రుట్ల రామచంద్రారెడ్డి అండతో ఐలమ్మ భూమి దక్కించుకుందని ఆయన అన్నారు.ఈ పోరా టంలో తన భర్త ఆమె పిల్లలు ప్రాణాలు అర్పిం చిన వదిలిపెట్టని వీర వనిత ఐలమ్మ అని అన్నారు. రజాకార్లు బ్రిటిష్ వాళ్లని కూడా తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్, దాసరి సాంబయ్య,మండల మాజీ అధ్యక్షులు వాసుదేవర పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో 5వ రోజు వైభవంగా దసరా ఉత్సవాలు

**– అమ్మవారికి అష్టోత్తర కలశాభిషేకం**
**– శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారములో అమ్మవారు**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని కేశవాపురం– జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు గత ఐదు రోజుల నుండి కొనసాగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా ఈ రోజు ఉదయం సుప్రభాత సేవ, శ్రీ అమ్మవారికి ప్రాత: కాలార్చన, శ్రీ లక్ష్మీగణపతి అనుష్టానములు, వేదపారాయణం, నవగ్రహ జపములు, శ్రీ సూక్త, మన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, రుద్ర హెూమం, శుక్రవారం సందర్భంగా అమ్మవారికి "అష్టోత్తర కలశాభిషేకము (108 కలశములు)" పూజా కార్యక్రమము నిర్వహించబడనది. తొలుత దేవాలయం నుండి అమ్మవారిని మేళాతాళల నడుమ దేవాలయ ఆవరణలో గల కళావేదిక వద్దకు తీసుకొచ్చి గణపతి, కలశపూజలు నిర్వహించారు. అనంతరం కలశాలతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ఉత్సవమూర్తి అమ్మవారిని పంచామృతాములతో అభిషేకించారు. అనంతరం శుక్రవారం సందర్భంగా మహిళ భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక ప్రసాదములు తయారు చేయించి భక్తులకు వితరణ, కుంకుమపూజలో పాల్గొన్న మహిళ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం "చండీహెూమం", "లక్షకుంకుమార్చన" కార్యక్రమమం నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, భూక్యా గిరిప్రసాద్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**– శ్రీ మహాలక్ష్మీ దేవీ అలంకరణలో అమ్మవారు**

సాయంత్రం నీరాజన మంత్రపుష్పం, తీర్ధప్రసాద వితరణ అనంతరం తెలంగాణ పాల్వంచ కళాకారుల సంఘం వారిచే కళారూపాలు నిర్వహించబడినవి. ఉత్సవాల్లో భాగంగా శనివారమును పురస్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామివారికి సహస్రనాగవల్లి అర్చన (తమలపాకులతో" పూజా కార్యక్రమము నిర్వహించబడును. 6 వ రోజు అమ్మవారు "శ్రీ లలితా పరమేశ్వరీదేవి అలంకారము" లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

